ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 12-2-70 ★★ Telephone : 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

న్యాయశాస్త్రం చేసిన "హత్య"

బర్మింగ్‌హామ్, అక్టోబర్ 19 — జాన్ హీలీ అనే అతడు కారు ప్రమాదంలో మరణించి, రెండు నెలలు అయింది. అతనిని పదహారునంవత్సరాల తర్వాత చూచిన ఒక దాయాది మాత్రమే శవాన్ని గుర్తుపట్టాడు. ఇప్పుడు అసలు జాన్ హీలీ వచ్చి, తాను బ్రతికేవున్నానని అంటున్నాడు. అయితే, హీలీ బ్రతికే వున్నాడని న్యాయశాస్త్రం నిర్ధారణ చేస్తేగాని ఇతని విషయంలో ఏమి చేయడానికి వీలులేకుండా వున్నది. మరి పాతిపెట్టిన గోతిలో శవ మెవరిది ?

సంపుటి 7 : : సంచిక 110 | విజయవాడ, అక్టోబర్ 20, 1966 గురువారం | 6 పేజీలు : : 10 పైసలు

దేశ రక్షణకు, ప్రగతి సాధనకు వజ్రసంకల్పంతో సమైక్య కృషి

జాతి నుద్దేసించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్బోధ

వచ్చే శీతాకాలంలో యువజనులకు జాతీయ సేవా పథకం అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 19—

"దేశ రక్షణకు, ప్రగతిసాధనకు మనం సమైక్యతతో, సగర్వంగా వజ్రసంకల్పంతో దీక్షవహించాలి" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు జాతినుద్దేశించి ఉద్ఘాటించారు.

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆమె ఆకాశవాణిద్వారా జాతి నుద్దేశించి మాట్లాడుతూ "మనం భారతదేశాన్ని రక్షించకొనడమేకాదు, దానిని మనం ముందరటూమిగా సృష్టించుకొనాలి" అని అన్నారు.

యువజనుల సమస్యలను గురించి ఆమె ప్రస్తావించి, వారిని "భవిష్యత్తుకు వారసులుగా" అభివర్ణించారు. యువజనులకు ఎన్నిక చేసిన కొన్ని జాతీయ కార్యక్రమాలను అప్పగించడం అవసరమని, "యువజనుల జీవితాలలో ఏర్పడిన అగాధాలను అధిగమించడానికి, వెలితిని తీర్చడానికి జాతి జీవితంలో సమ్మిళితం చేసుకొనడానికి" అట్టి కార్యక్రమం అనివార్యమని ఆమె ఉద్ఘోషించారు.

వచ్చే శీతాకాలంలో ప్రయోగాత్మకంగా యువజనులకు జాతీయ సేవా పథకం అమలు జరపడం జరగగలదని ఆమె అన్నారు.

స్వచ్ఛంద ప్రాతిపదికపై దానిని అమలు జరపుతారు.

"మన విద్యార్థుల ఈ పథకం వల్ల ఆవశ్యకతను ప్రదర్శిస్తానడంలో నాకెట్టి సందేహం లేదు. అప్పుడు అది బృహత్తర పథకానికి పోషణం కాగలదు" అని ఆమె అన్నారు.

ప్రస్తుతం మన కళాశాలలలోను, పాఠశాలలోను వున్న దాదాపు ఏడుకోట్లమంది విద్యార్థులు 1985 నాటికి దాదాపు 17 కోట్లమంది కాగలరని అందరికి విద్యా పథకాయం కలుగజేయడానికి విద్యా విధానాన్ని అన్ని స్థాయిలలోను విస్తరించవలేయాలని, జాతికి అవసరమైన విజ్ఞానవంతులయినవారికి శిక్షణ ఇవ్వాలని ఆమె అన్నారు.

విద్యకోసం విద్య గరళాలనే సత్యం నిష్ప్రయోజనమని, వృత్తి విద్యకుప్రాధాన్యం ఇవ్వాలని వంకల్పించామని ఆమె అన్నారు.

విద్యా విధానం స్వరూప స్వభావాలను, లక్ష్యాలను పూర్తిగా మార్చాలని సంకల్పించినట్టు ఆమె పేర్కొన్నారు.

ఆహారపరిస్థితి

ఆహారపరిస్థితిని గురించి ఆమె ప్రస్తావించి, ఆహారపరిస్థితి క్లిష్టంగా వున్నదని, వర్షాలు ఈ సంవత్సరం కూడ సరిగాలేవని దేశంలో కొన్ని ప్రాంతాలు చెప్పవలసినవి కాని బాధలకు గురి అవుతున్నవని, ముఖ్యంగా బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో కొన్ని భాగాలలో ఈ పరిస్థితి ఏర్పడినదని ప్రధాని అన్నారు.

మొత్తంమీద దేశంలో వ్యవసాయ రంగంలో పరిస్థితి విప్లవకరంగా మెరుగుగా వున్నదని ఆమె అన్నారు.

"ఒక పర్యాయం వెనుకటికి చూచుకున్న పక్షంలో మనం అత్యంత క్లిష్టపరిస్థితిని అధిగమించాము అనే భావం ఏర్పడుతుంది. మున్నెడు ఎదురైన దుర్భిక్ష పరిస్థితి వల్ల ఏర్పడిన క్లిష్టదశను కనీవినీ ఎరుగని ఇబ్బందులతోనే అధిగమించాము" అని ప్రధాని అన్నారు.

డార్జీలింగ్‌లోని హిమాలయ పర్వతారోహణ సంస్థను ప్రధాని ఇందిరా గాంధి సందర్శించినప్పుడు ఎవరెస్ట్ విజేత టెన్సింగ్ నోర్కే ఆమెకు సంప్రదాయసిద్ధంగా స్వాగతమిచ్చారు

లోకంతీరు

"మనుష్యుల రక్షణ భారం కూడా ఒకటి పెడితే బాగుండును".

దేశంలో కలుషితమైన వాతావరణం

గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్లై ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 19—

దేశంలో ప్రస్తుతం నెలకొనివున్న అస్వస్థత వాతావరణంపట్ల తాను తీవ్రంగా వ్యథ చెందుతున్నానని రాష్ట్ర గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్లై నేడిక్కడ చెప్పారు.

ఎన్.సి.సి. డైరెక్టరేట్ కొత్త భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇలా అన్నారు: "దేశ సేవకు నా జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా ప్రస్తుతం దేశంలో నెలకొనివున్న అస్వస్థత వాతావరణంపట్ల నేను తీవ్రంగా ఆందోళన చెందుతున్నాను. ముఖ్యంగా విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యంపట్ల ఆందోళన చెందాను."

తన విద్యార్థి జీవితం గుర్తుకువచ్చినప్పుడు తన ఉపాధ్యాయులు గుర్తుకువచ్చినప్పుడు వారిపట్ల తనకు అపారమైన గౌరవాభిమానాలు కలుగుతాయని ఆలాంటి గౌరవాభిమానాలు ఈ నాటి విద్యార్థులలో కానవచ్చడం లేదని గవర్నర్ అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి గల కారణాలను వివరిస్తూ శ్రీ థానుపిళ్లై ఇలా అన్నారు:

"విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి పెద్దలు బాధ్యులని కొంతమంది చెబుతున్నారు. ఉపాధ్యాయులు బాధ్యులని కొంతమంది వాదిస్తున్నారు. మరి కొంతమంది కానవచ్చు బాధ్యులని అంటున్నారు. అయితే ఈ ప్రకటనలు ఏ ఒక్కటీ మొత్తంగా విశదాదని వ్యక్తిగతంగా నేను అభిప్రాయపడుతున్నాను.

"ఉపాధ్యాయులు బాధ్యులు కారు. మంత్రులు బాధ్యులుకారు. విద్యార్థులు బాధ్యులుకారు. అయితే ఈ క్రమశిక్షణకు ఎవరు బాధ్యులు? భగవంతుడే బాధ్యుడు కాబట్టి భగవంతునివల్ల విశ్వాసంపుంచుదాం."

"పార్లమెంటులో జరుగుతున్న సంఘటనల విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి పరోక్షంగా తోడ్పడుతున్నవని కొంతమంది చెబుతున్నారు. అలా ఎందుకు జరగాలి ఎక్కడో జరిగినప్పుడు మరొకచోట జరగకూడదని అవసరం లేదు." అని ఆయన ఉద్ఘాటించారు.

విద్యార్థుల పడవడిని తీర్చిదిద్దడానికి ఎన్.సి.సి. శిక్షణ ఉపయోగపడగలదని తాను ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఎన్.సి.సి. శిక్షణ కాలం ఎక్కువగా వుండాలని ఆయన సూచించారు. ఎన్.సి.సి. శిక్షణపై ఇస్తున్నదే సొమ్ము దేశంలో క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తయారుచేయడానికి తోడ్పడాలని శ్రీ థానుపిళ్లై అన్నారు.

ఎన్. సి. సి. డైరెక్టర్ ప్రసంగం

అంతకు ముందు ఎన్. సి. సి. డైరెక్టర్ ఎయిర్ కమోడోర్ కె. దాస్ స్వాగతం చెబుతూ యూనివర్సిటీలో ప్రమాణాలు పడిపోవడం, కానవచ్చడంలో అల్లర్లు దేశంలో విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యానికి పరోక్షంగా కారణమని అన్నారు.

(మిగతా ఆరవ పేజీలో)



శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి, డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య గార్లకు హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు ఎలక్షన్ టిక్కెట్లను నిరాకరించింది.

"ప్రత్యేకంగా ఏ దేశపరిస్థితిని త్రైపాక్షికసభ చర్చించబోదు"

ప్రపంచ సమస్యలను సమీక్షించడమే ఢిల్లీ సమావేశం లక్ష్యమని శ్రీ ఝా ప్రకటన

అంతర్జాతీయ సఖ్యత పెంపొందడానికి ఇది దోహదం చేయగలదని ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

ఢిల్లీలో జరుగనున్న టిటో - నాసర్ - ఇందిరల సమావేశం నేటి ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించబోదని, అయితే సమావేశంలో ఈ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకునే చర్చలు జరగగలవని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఏ. ఎన్. ఝా నేడు తెలిపారు.

త్రైపాక్షిక సమావేశాన్ని గురించి తోడ్పడగలవో యో విస్తారవి ఆయన అన్నారు.

ఈ సమావేశంలో జరిగే చర్చలవల్ల శాంతిని, అంతర్జాతీయ సఖ్యతను పెంపొందించే అంశములను ఇతర దేశాలు కూడ చేయడానికి దోహదం లభించగలదని ఇందియా ఆశిస్తున్నట్టు ఝా చెప్పారు.

ఈ సమావేశం ఏ ప్రత్యేక లక్ష్య సాధన కోసం ఏర్పాటు కాలేదని ఆయన వివరించారు.

నిర్ణీత కాలానికొకసారి ఈ మూడు రాజ్యాల మధ్య చర్చలు జరుగుతున్నవని 1956 లో బ్రియోనిలోను, 1961 లో కయిరోలోను జరిగినవని, అలాగే ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్నవని ఝా చెబుతూ తమకు అనుకూల దాయకమైన అంశాలపై విస్తృతగా చర్చలు జరపడమే దీని లక్ష్యమన్నారు.

"తమకు అనుకూల దాయకమైన అన్వేషణకి వంకచేసమైన అర్థం తీయరాదని, నేడు ప్రపంచంలో జరిగే సంఘటనలన్నీ అందరకు సంతృప్తి కలిగించినవేనని ఝా సమర్థించారు.

ఈ ముగ్గురు నాయకులు మొత్తం ఆసియా రాజ్యాలన్నింటి తరపున మాట్లాడతారని అయితేవారు చెప్పే విషయాలు ప్రపంచంలో కొంత ప్రాముఖ్యం వుంటుందని ఝా అన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 19— రవీంద్ర భారతిలో నేషనల్ థియేటర్ ప్రదర్శించిన అనిమేషన్ అధ్యర్యాన రేపు సాయంత్రం 6.15 గంటలకు "రాజీనామా" నాటిక ప్రదర్శిస్తారు. ఈ నాటికకు శ్రీమతి నీరాదేవి కర్తృత్వం వహిస్తారు.

కేంద్ర సిబ్బంది కరవు భత్యం

గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారసులకు ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యంపై గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినది.

1965 డిసెంబరు ఒకటవతేదీనుండి కేంద్రప్రభుత్వోద్యోగులకు కరవుభత్యం చెల్లింపు విషయంలో అమొత్తం వక్రమైనదా కాదా అనే నిర్ణయమిత అంశంపై సిఫారసులను కేంద్రం ఆమోదించింది.

నెలకు 400 రూపాయలకంటె తక్కువ వేతనం తీసుకునేవారి విషయంలో లోగడ కరవుభత్యం హెచ్చింపడం జరిగినది.

నెలకు వెయ్యిరూపాయలకంటె తక్కువ వేతనం తీసుకొనే ఉద్యోగస్తుల కరవుభత్యాన్ని సవరించాలని ప్రభుత్వం నిర్ణయించినది.

నెలకు నాలుగువందల రూపాయలలోపు జీతం తీసుకొనే ఉద్యోగులకు దాస్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా 1965 డిసెంబర్ ఒకటవ తేదీనుండి దరలలో వచ్చిన 65 పాయింట్ల హెచ్చింపు మేరకు కరవుభత్యం చెల్లించాలని గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారసు చేసినది.

నాలుగు రకాల వర్గీకరణల కిందవున్న వేతనాల స్కేల్స్‌ను తీసుకొంటున్న విధానానికి ఈ పద్ధతిని కలుగజేయాలని సిఫారసు చేయడం జరిగినది.

ఇతర సిఫారసులు : (1) 1965 డిసెంబరు ఒకటవ తేదీకి పూర్వం కరవుభత్యం సమస్యపై అ మొత్తం వ పోతుందా లేదా అనే అంశాన్ని తిరగతోడడాన్ని, 1966 జులై నాటికి ముగిసే 12 నెలలను కార్మికుల విషయ వస్తువుల ధరల ఇండెక్స్ నెంబర్ 175 పాయింట్లు చేరుకొన్నందున దాస్ కమిషన్ సూచించిన విధంగా కరవుభత్యం చెల్లించాలి.

ఈ మొత్తాన్ని 1966 ఆగస్టు ఒకటవ తేదీనుండి 400 రూపాయల లోపువారికి యివ్వాలని సూచించారు.

యుగోస్లావ్ ప్రెసిడెంట్ టిటో ఢిల్లీ పయనం

త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనడానికై

బెల్‌గ్రేడ్, అక్టోబర్ 19—

న్యూఢిల్లీలో జరుగనున్న అలీన రాజ్యాల త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనడానికై 23 మంది సభ్యులు గల తన ప్రతినిధివర్గంతో సహా యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడిక్కడ నుంచి విమానంలో ఇండియాకు బయలుదేరి వెళ్ళారు.

లాంఛనప్రాయమైన ఎజెండాతో నిమిత్తంలేకుండా ప్రపంచ పరిస్థితిని మార్చు చేయడంలో అలీనవిధానం సమర్థవంతమైన పాత్ర వహించడానికి తగినట్లు దానిని మరింతగా చైతన్యవంతం చేయడానికిగల అవకాశాలను గురించి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌తోను, ప్రధాని ఇందిరా గాంధితోను చర్చించాలని ఆయన అభిలషిస్తున్నట్టు తెలుస్తున్నది.

సిద్ధాంతాల ప్రాతిపదికపై జరిగే సైనిక ఒప్పందాలవంటివి అంతర్జాతీయ ఉద్రిక్తతలు పరిణతంగా నిర్విఘ్నం కాకపోవని, అందువల్ల అలీన రాజ్యాలు తమ కృషిని విస్తృతం చేసి శాంతియుత సహజీవనానికి, ప్రపంచ శాంతిపరిరక్షణకు పాటుపడుతున్న అభ్యుదయ కాముకమైన ఇతర దేశాలతో సన్నిహితత్వాన్ని ఏర్పరచుకొనాలని టిటో విశ్వసిస్తున్నారట.

ఇప్పుడు అలీన విధానం కొన్ని దేశాలకే పరిమితంగా వుండే దశను అధిగమించినదని. శాంతియుత సహజీవనం, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకొనకపోవడం, శాంతియుతంగా అంతర్జాతీయ వివాదాల పరిష్కారం సూత్రాలను నేడు పెక్కు దేశాలు ఆమోదిస్తున్నవని టిటో ఇటీవలనే పేర్కొన్నారు.

ఇదివరలో సైనిక ఒప్పందాల ద్వారా ఏదో ఒక కూటంతో ముడివడివున్న దాలదేశాలు ఈ సూత్రాలవల్ల హర్షం తెలుపుతున్నవని యుగోస్లావియా భావిస్తున్నది.

ఈ సందర్భంలో స్వీడన్, రుమేనియా, కెనడా, ఫ్రాన్సులను, తుదకు ఇరాన్, పాకిస్తాన్‌లను కూడా పేర్కొనడం జరిగింది.

ఈ దేశాలు సిద్ధాంతాలు ఏవైనా ప్రపంచ శాంతి పరిరక్షణలో వాటి సహకారాన్ని పొందడానికి అలీనరాజ్యాలు యత్నించాలని యుగోస్లావియా అభిప్రాయపడుతున్నది.

ఆ దేశాల స్వతంత్ర వైదేశికవిధానాలను ప్రోత్సహించడానికి అలీనరాజ్యాలు వెనకాడనివిషయంలో వాటినికూడా అలీనవిధానం వైపునకు త్రిప్పుకొనవచ్చునని టిటో తలపోస్తున్నారు.

దీనివల్ల అలీనవిధానం బాగా పటిష్ఠమై తన పథకులనిని విస్తరించుకొనగలదని, ప్రపంచ శాంతికి మరింత సమర్థంగా కృషి సాగించగలదని టిటో విశ్వాసం.

ఆఫ్రికాలోను, మధ్యప్రాచ్యంలోను, ఆసియాలోను సామ్రాజ్యవాదుల, వలసపాలకుల ఒత్తిళ్లను అనాటికానాడు పెరగడాన్ని గురించి చర్చలలోపరిశీలించాలనికూడా నాసర్, ఇందిరలను టిటో కోరగలరని తెలుస్తున్నది.

ఆఫ్రికాలో కుట్రలకు, మధ్యప్రాచ్యంలో ఇస్లామిక్ తగాదాలకు కారణం అ ప్రాంతంలో అలీనవిధానాన్ని ఒకవేళ వరతుపాటి బ్రిటన్, అమెరికాలు యత్నించడమేనని టిటో అభిప్రాయపడుతున్నారు.

అలీనదేశాల సమస్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— ఆసియా, ఆఫ్రికాలలోని అలీన రాజ్యాలకు సంబంధించిన కొన్ని సమస్యలపై 21వ శతాబ్దపు ఇక్కడి ప్రారంభంకానున్న ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా రాజ్యాధినేతలు ఒక అభిప్రాయానికి రాగలరని తెలుస్తున్నది.

మూడు రాజ్యాల అధినేతల సమావేశం పరిణామ ఈ మూడు దేశాలకు మాత్రమేగాక అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడడానికి కూడా తోడ్పడగలవని ఇందియా ఆశిస్తున్నది.

చాలాకాలంతర్వాత అంతర్జాతీయ ప్రాముఖ్యంగల ఒక సమావేశం ఇందియాలో జరుగుతున్నదన్న సంతృప్తిని అధికార వర్గాలవారు వెలిబుచ్చుతున్నారు.

ఈ సమావేశంలో ముగ్గురు నాయకులకు తోడ్పడ ప్రతి అంశంపైన అలీన దేశాల సమస్యలు, మూడు దేశాలమధ్య మరింత సన్నిహిత సంబంధాలు వెలకొల్పుకొనడానికి మార్గాలు, వియత్నాం, రొడీషియా, నైజీరియా, విరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం, వర్ధమాన దేశాలమధ్య ఆర్థిక సహకారం— వర్చ జరగగలదని మరికొందరు భావిస్తున్నారు.

అగ్నేయాసియాలో పరిస్థితిని గురించి ప్రముఖంగా చర్చించగలరని అనుకొంటున్నారు.

అగ్రరాజ్యాలు అలీన దేశాలపై తీసుకొని వస్తున్న వత్తిడిని గురించికూడా వీరు చర్చించగలరని అనుకొంటున్నారు.

సంపన్న దేశాలు వర్ధమాన దేశాలకు సహాయం చేయడానికి వైముఖ్యాన్ని ప్రదర్శించడమేకాక ఇతర విషయాలతో ఆ సహాయాన్ని ముడిపెట్టడమే జరుగుతున్నది.

ఇది చాలా తీవ్రమైన సమస్య అని ఈ ముగ్గురు నాయకులు దీన్ని గుర్తించగలరని అనుకొంటున్నారు.

మారిన ప్రపంచ పరిస్థితిలో అలీ

(మిగతా 3 వ పేజీలో)

పెహరాన్‌కు నేపాల్ రాజదంపతుల రాక

పెహరాన్, అక్టోబర్ 19 — నేపాల్ రాజు మహేంద్ర, రాణిరత్న విమానంలో ఇక్కడికి వచ్చారు. వారు ఇక్కడ షా అతిథులుగా మూడు రోజులు వుంటారు.

యూరప్ వెడుతూ ఇక్కడికి వచ్చిన నేపాల్ రాజదంపతులను ప్రిన్స్ అబ్దుల్ రెజా, ప్రధాని అమీర్ అబ్బాస్ హాలేదా ఉన్నతాధికారులు కలుసుకున్నారు.

★ కృతజ్ఞతలు ★

నా పైగల ప్రేమాభిమానాలు వాత్సల్యము ప్రకటిస్తూ ఈ నెల 5 వ తేదీని పాలకొల్లు పౌరులు, రాష్ట్రంలోని ఇతర అభిమానులు నా కెంతో ఘనంగా సన్మానించి గౌరవించారు.

ఆ సందర్భంలో సన్మాన సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి గౌ॥ కాసు బ్రహ్మానందరెడ్డి గార్కి, సభా సారథులకు కేంద్ర ఉపమంత్రి గౌ॥ శ్రీ బి. యస్. మూర్తి గార్కి, సన్మాన పంచికను అవిష్కరించిన గౌ॥ శ్రీ టి. వి రాఘవులు గార్కి, సన్మాన సంఘము వారికి, కార్యకర్తలకు, సన్మానపత్రాలు సమర్పించిన సంఘాలకు, వ్యక్తులకు, శుభాకాంక్షలు పంపిన వారికి, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న యావన్మంది ప్రజానీకానికి నా హృదయపూర్వక వినమ్రవందనములు సమర్పిస్తున్నాను.

పాలకొల్లు
తి. 15-10-66

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి
M. L. A

1966 అక్టోబర్ 20 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ సప్తమి
సప్తమి : రా॥ 10.30 పూర్వాషాఢ : రా॥ 3.58
శేషవర్జ్యం : ఉ॥ 7.33 వరకు
,, తె॥ 5.38 నుంచి

1966 అక్టోబర్ 21 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
ఆశ్వయుజ శుద్ధ అష్టమి
అష్టమి రా॥ 11.49 ఉత్తరాషాఢ : రా॥ 10.48
శేషవర్జ్యం : ఉ॥ 7.22 వరకు
,, తె॥ 3.12 నుంచి 4.57 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పెట్రోల్ పరిశ్రమ

ఇండియా, రష్యాలమధ్య కడచిన పక్షేళ్ళుగా ఆర్థిక, సాంకేతిక రంగాలలో సన్నిహిత సహకారం వర్ధిల్లుతున్నది. రష్యా తోడ్పాటుతో పెక్కు భారీ పరిశ్రమలు స్థాపించబడుతున్నాయి. దీనికి సరికొత్త ఉదాహరణ గుజరాత్‌లోని కోయాలీ నూనె శుద్ధి కర్మాగారం. మంగళవారంనాడు దానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ చెప్పినట్టు, మన పెట్రోల్ పరిశ్రమ ప్రగతిలో ఇది మరొక ముఖ్య ఘట్టంగా భాసిస్తున్నది.

కర్మాగార నిర్మాణంలో తోడ్పడిన సోయుజ్ యూనియన్‌కు మన కృతజ్ఞత వెల్లడిస్తూనే ఒక ముఖ్య విషయాన్ని ఇక్కడ గుర్తుచుకోవలసివుంది. కడచిన మూడు ప్రణాళిక కాలంలోను భారీ పరిశ్రమ లనేకంగా నెలకొల్పుకున్నాము. వీటిలో చాల వరకు విదేశీ నిపుణుల సహకారంతోనే రూపొందిన మాట నిజమే. అయినా, రానురాను మన ఇంజనీర్లు, తదితరులు సాంకేతికానుభవం గడిస్తూ, భారీ కర్మాగారాల నిర్మాణంలో అధికాధికంగా పాల్గొంటున్నారు. మరి కొన్నళ్ళు పోయేసరికి విదేశీయమైన సాంకేతిక సహాయం లేకుండానే పూర్తిగా మన నిపుణులే నిర్మాణం కొనసాగించగల పరిస్థితి కానున్నది.

ఇప్పుడు గుజరాత్ నూనె శుద్ధి కర్మాగారంలోకూడా రష్యన్ సహకారంవున్నా, అధిక భాగం మన ఇంజనీర్లు, మన నిపుణులే పాల్గొన్నారు. ఉపయోగించిన సాధన సామగ్రిలో నూటికి 60 వంతులు ఇండియాలో తయారైనవే కావడం ఇంకొక విశేషం.

ప్రత్యేకించి వ్యవసాయపు పనులకు కావలసిన డీసెల్ నూనె అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కర్మాగారాన్ని నిర్మించడం జరిగిందని కేంద్ర మంత్రి శ్రీ అలగేశన్ పేర్కొన్నారు. పరిశ్రమలలోనే కాక, వ్యవసాయంలో కూడా డీసెల్ వాడకం అధికమవుతున్నది. ఇది ఇంకా అధికం కావలసి వున్నది. అధికోత్పత్తికై జరుగుతున్న కృషిలో ఒక భాగంగా వ్యవసాయ యంత్ర పరికరాలకు ఎంత ఎక్కువగా, ఎంత చౌకగా నూనె సప్లయి చేయగలిగితే అంతగా మన కృషి ఫలిస్తుంది. అందుచేత ఇంకా ఇట్టి కర్మాగారాలు విరివిగా నెలకొనవలసివుంది.

అయితే, ఒకటే చిక్కు. నూనెశుద్ధికర్మాగారాలను నెలకొల్పుకుంటున్నాము. కాని, శుద్ధి చేయడానికి కావలసిన ముడి నూనెను మనం దేశంలో ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాము; దిగుమతి చేసుకోవలసి వస్తున్నది.

తృతీయ ప్రణాళికలో 203 కోట్ల రూపాయల విలువగల విదేశీ ద్రవ్యాన్ని వెచ్చించి 3 కోట్ల 20 లక్షల టన్నుల ముడి నూనెను దిగుమతి చేసుకున్నాము. చతుర్థ ప్రణాళికలో అవసరాల నిమిత్తం కూడా మరొక 457 కోట్ల రూపాయల ఖర్చుతో అయిదు కోట్ల టన్నుల నూనెను దిగుమతి చేసుకోవలసివుంది.

అందుచేత నూనె శుద్ధికి సంబంధించినంత వరకు మన అభివృద్ధి సంతృప్తికరంగానే వున్నా, ముడి నూనెకోసం ఇతర దేశాలపై ఆధారపడక తప్పడంలేదు. ఇందుకోసం అమూల్యమైన విదేశీ ద్రవ్యాన్ని కోల్పోక తప్పడంలేదు. కనుక, ముడి నూనె ఉత్పత్తి కోసం మన దేశంలో తీవ్ర ప్రయత్నం జరగాలి. కాంబే అఖాతం, కోరమాండల్ కోస్తా మొదలైనచోట్ల భూగర్భంలోను, సముద్రగర్భంలోను కూడా నూనెగనులకోసం అన్వేషణ జరగాలి. ఈ అన్వేషణ సఫలమయ్యేవరకు పెట్రోలియం విషయంలో మనది పరాధీనతే.

ఉత్తర రాష్ట్రాల దుర్భిక్షం

గత సంవత్సరం అనావృష్టి కొద్ది కారణమ్యాలతో మొత్తం దేశాన్నే చీకాకు పరచింది. ఈ యేడాది దక్షిణాది రాష్ట్రాలలో పరిస్థితి చాలవరకు మెరుగైంది. కాని, ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాలను అనావృష్టి ఇంకా విడిచి పెట్టలేదు.

అనావృష్టి కారణంగా, గత సంవత్సరం కంటె తీవ్రంగా దెబ్బతిన్న రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్, బీహారులు, ఇంకా గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కూడా చాలా ప్రాంతాలలో అనావృష్టి విలయతాండవం చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి.

ఉత్తరప్రదేశ్‌లోని 54 జిల్లాలలోను 41 జిల్లాలలో వర్షాభావం ఇదివరకెన్నడు లేనంత స్థాయిలో ఏర్పడింది. సుమారు 110 కోట్ల రూపాయల విలువగల పంట నష్టమైపోయిందని అంచనా. రిజర్వాయర్లు నిండక విద్యుచ్ఛక్తి ఉత్పత్తి దెబ్బతిని, పరిశ్రమలు కూడా నష్టపడుతున్నాయి.

అదేవిధంగా బీహారులోకూడా పరిస్థితి చాలా దారుణంగానే వుంది. 31 లక్షల ఎకరాలలో పంట పూర్తిగా నష్టమైపోయిందట. కరీఫ్ పంట మాత్రమేకాదు; వర్షాలు కురవకపోవడంవల్ల నేలలో తగినంత చెమ్మలేక, రాబీ పంటకూడా నష్టం కావచ్చునని తెలుస్తున్నది. మొత్తం కొరత 64 లక్షల టన్నుల వరకు వుండగలదని అంచనా వేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు కరువు పనులను ప్రారంభించి పేదవర్గాలకు యథాశక్తిగా తోడ్పడుతున్నాయి. ఈ విధంగా ఎంత చేసినా, ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనడం కేవలం రాష్ట్ర ప్రభుత్వాలవల్లనే అయ్యే పని కాదు. కేంద్రంకూడా భారీఎత్తున సహాయానికి రావాలి. దుర్భిక్షప్రాంతాలకు తన నిల్వల నుంచి ఆహారధాన్యాలను త్వరితంగా, సక్రమంగా సరఫరా చేయించాలి. ఈ సమస్యను కేవలం రాష్ట్రప్రభుత్వాలకే వదలిపెట్టి ఊపేక్షించడం తగదు. ఆహార సమస్య ముదిరి ముదిరి రాజకీయ సమస్యగా పరిణమించే పరిస్థితిని తెచ్చుకోగూడదు.

ఉత్తరాదిలో ఏర్పడిన అనావృష్టి కారణంగా ఈ యేడాదిలో ఆహారోత్పత్తిని గణనీయంగా పెంచడానికి జరుగుతున్న కృషి భగ్నమైపోయే ప్రమాదం వున్నది. మొట్టమొదటి నుంచి చిన్న నీటి వనరుల అభివృద్ధిని—ముఖ్యంగా భూగర్భ జలాశయాలను—నిర్లక్ష్యం చేసి, అపార ధనాన్ని భారీ ప్రాజెక్టులపైనే వెచ్చించడంవల్ల ఏర్పడిన పరిస్థితి ఇది. ఇకనైనా అనావృష్టి నెదుర్కొనడానికైనను, దుర్భిక్ష ప్రాంతాలలో చిన్న నీటి వనరులను పెంపొందించుకునే కృషి పెద్దయెత్తున ప్రారంభం కావాలి.

ఆదర్శ భార్య

సకల సద్గుణవతియైన సతికోసం ఇకనుంచి ఎవరూ ఆర్టీ శ్రమపడక్కరలేదు. లేడీ బేడెన్ పవెల్ మొన్న పూనాలో సలహా ఇచ్చినట్టు గర్ల్ గైడ్‌ను పెళ్ళిచేసుకుంటే సరి.

ఆమె గర్ల్ గైడ్ ఉద్యమానికి నాయకురాలు. ఆ ఉద్యమం బాలికలలో ఓర్పు, నేర్పు, మంచి, మర్యాద, చొరవ, ధైర్యం, దార్ఢ్యం మొదలైన సద్గుణాలను పెంపొందించడానికి ఉద్దేశించింది. మరి ఇన్ని ఉత్తమ లక్షణాలలో శిక్షణ పొందిన యువతులు గర్ల్ గైడ్‌లలో కాక రెడీమేడ్‌గా ఎక్కడ దొరుకుతారు?

కాని, మన యువకులు ఈ లక్షణాలతోనే తృప్తిపడతారా? కొందరికి తమ భార్యలు సినీతారలంత అందంగా వుండాలి. కొందరికి చదువుకున్న అమ్మాయిలు కావాలి. కొందరికి సంగీతం వచ్చిన భార్య లుండాలి. కొందరికి భార్య ఎలాటిదైనా మామగారికి బాగా ఆస్తి వుండాలి. కొందరికి సంప్రదాయం మంచిదైతే చాలు. పనీపాటు చేతనైతే కొందరి దృష్టిలో భార్యకు మరే అర్హత అక్కరలేదు. లోకో భిన్న రుచిః.

అందుకే మన పూర్వులుకూడా వీటిలో నన్ని ఉత్తమ లక్షణాలను పోగేసి—"కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, రూపేచ లక్ష్మీః, క్షమయా ధరిత్రీ, స్నేహేచ మాతా, శయనేషు వేశ్యా" అని ఆదర్శ భార్యను నిర్వచించారు.

ఇంతకీ ఇది కేవలం పురుషుల దృష్టినుంచి ఆలోచించి చెప్పిన మాట. యువతులకు మాత్రం తమ భర్తలు ఆదర్శపాయులై వుండాలని వుండదా? అట్టివారికి లేడీ బేడెన్ పవెల్ సలహా నీ కొంచెం పొడిగించి, బోయ్ స్కౌట్లను అంటకడితే సరిపోతుందేమో.

జాన్సన్ ఆసియా పర్యటన - కొన్ని అపశ్రుతులు

ఈ నెలాఖరులో మనిలాలో కొన్ని ఆసియా రాజ్యాల అధినేతలు ప్రెసిడెంట్ జాన్సన్‌తో సమావేశం కానున్నారు. వీరు జాన్సన్‌కు సమర్పించవలసిన "విన్నపా"లను తయారుచేసుకుంటున్నారట.

పాపం, వీరెంత చిత్తశుద్ధివహించినా! ఇంతవరకు వాషింగ్టన్ ప్రతి దేశ స్వాతంత్ర్యాన్ని ఎంతో కొంత తుంగిస్తున్నది. మరి అది స్వేచ్ఛా ప్రపంచం కోసం పోరాడుతున్నదట్రా!

అయినా, ఇందులో వేళ్ళు పాదవలసిన పని లేదు. అయితే, ఈ రాజ్యాలు జాన్సన్‌కు కేవలం విన్నపాలుచేయడం లేదనుకోండి. ఆయనకు సమర్పించడానికి "ప్రతిపాదనలు"తయారుచేస్తున్నాయి. అమెరికా నుంచి మరింత సహాయం లభించాలని ఈ రాజ్యాలు ఆందోళన ప్రారంభించగలవట. కాని, అమెరికా సహాయంతోపాటు వచ్చే నిర్బంధాలవల్ల ఈ దేశాలైన ఆందోళన చెందుతున్నవట.

జాన్సన్‌కు తమ దేశం వచ్చినప్పుడు అతడు స్వాగతమివ్వడానికి ఈదేశాల పారందడు నిధుల వన్నాహాలు చేస్తున్నారు. అయితే, తంపర్వాల్లో వీరు పైటహాళ్ళ పిల్లంది తోడ్పాటు కూడా తీసుకుంటున్నారనుకోండి.

ప్రెసిడెంట్ ప్రత్యేక సహాయకుడైన బిల్ మోయర్ 40 మంది సహాయకులతోకలిసి మొన్న అస్ట్రేలియా నుంచి మనిలా బయలుదేరాడు. అస్ట్రేలియాలో ఆయన ఆసేన సెక్యూరిటీ అధికారులు, 30 మంది ఉన్నతాధికారులను వదిలిపెట్టి వచ్చాడు. అమెరికా ప్రెసిడెంట్ వచ్చినప్పుడు ఆయా దేశాలలో యుద్ధ వ్యతిరేక విన్యాసాలు, ప్రదర్శనలను చెయ్యడానికి సన్నాహాలుసాగుతున్నాయి. వీటిని విరోధించడానికి ఆయా దేశాల ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి.

వియత్నామ్‌లో అనిశ్చితి

జాన్సన్ ఎదుర్కొనవలసిన మరికొన్ని చిక్కులు వియత్నం లేకపోలేదు. వాషింగ్టన్‌లో మొన్న ప్రకటించిన కాంగ్రెస్ వివేచిక దక్షిణవియత్నామ్‌లో పెచ్చుమీరిన అనిశ్చితిని గురించి పేర్కొంటున్నది. 1963 నుంచి అమెరికా వియత్నామ్‌కు సహాయం కింద అరువందల కోట్ల డాలర్లను ఇచ్చిపెట్టింది. ఈ సొమ్ములో చాలా భాగం కొందరు బ్లాక్ మార్కెటీర్లు, స్వార్థపరులు మొదలైన వారి జేబులలోకి పోయింది.

వేరు సైగాన్‌లో ఎక్కడ చూచినా అమెరికన్ విలాససామగ్రి, అమెరికన్ నైట్‌క్లబ్‌లు కానవస్తాయి. నేరాలు పెరిగిపోయాయి. అక్కడ అనిశ్చితకరమైన వాతావరణం ఏర్పడింది.

ఒకప్రక్క అమెరికాలో కాంగ్రెస్ ఎన్నికలు జరుగనున్న సందర్భంలో, మరొకవంక ఆసియాలో జాన్సన్ పర్యటిస్తున్న సందర్భంలో ఈ వివేచిక ప్రకటించబడడం అటు జాన్సన్‌కుగాని, ఇటు ఆయన పర్యటించే ఆసియా దేశాలకుగాని ఎంతమాత్రం మంచిది కాదు. పెక్కుమంది పత్రికా రచయితలు అనేక వ్యాఖ్యానాలు దక్షిణ వియత్నామ్ నుంచి వచ్చిన వార్తలనే ఈ వివేచిక ప్రదర్శనకు స్తున్నది. ఆ వ్యక్తు ఈ వ్యక్తికా రచయితలను అమెరికా అపహాస్యం చేసింది: రహస్య కమ్యూనిస్టులని నిందించింది. మరికొందరిని బెదరించింది కూడా.

ఈ వివేచిక ఇప్పుడు అమెరికా గొంతులో వచ్చిపెంక్కాయ అయి కూర్చున్నది.

అమెరికాకు ఆస్ట్రేలియా మద్దతు

ఇటీవల వియత్నాం యుద్ధాన్ని కొనసాగించడంలో అమెరికాకు ఆస్ట్రేలియా సైద్ధాంతిక మిత్రరాజ్యంగా వున్నది. వియత్నామ్ యుద్ధానికి, దక్షిణ వియత్నామ్‌కు మిన్నహాయిస్తే, అమెరికా తరువాత సైన్యాలను పంపుతున్నది ఆస్ట్రేలియా మాత్రమే. అందువల్ల వియత్నామ్ యుద్ధంపట్ల ఆస్ట్రేలియాలో ప్రతిపక్షం సాగుతున్నది.

ఇందుకు ఉదాహరణ విక్టోరియా రాష్ట్రశాసనసభ్యుల్లికి జరిగిన ఉపఎన్నికలో ఒక లేబర్ పార్టీ అభ్యర్థి పదిహేను వేల ఓట్ల మెజారిటీతో ఎన్నికైనాడు. బ్రిటిష్ లేబర్ పార్టీవలె కాకుండా ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ వియత్నామ్ యుద్ధాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్నది. అందువల్లనే, అమెరికాను సమర్థించడం మానివేయడం తమ దేశానికి ఆత్మహత్యా సదృశ్యమని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ హాల్టన్ పదే పదే హెచ్చరిస్తున్నాడు. మరొక నెల రోజులలో ఆస్ట్రేలియా పార్లమెంటుకు ఎన్నికలు జరగనుండగా, ఆస్ట్రేలియన్ ప్రభుత్వ పరిస్థితి ఇలా వుంది.

ఈ ఉపఎన్నిక జరిగిన రోజున లేబర్ పార్టీనాయకుడు శ్రీ ఆర్థర్ కాల్వెల్ ఒకప్రకటనచేస్తూ తన పార్టీ వచ్చే ఎన్నికలలో గెలిస్తే వియత్నామ్ నుంచి ఆస్ట్రేలియన్ సేనలను ఉపసంహరించుకొనగలమని పేర్కొన్నాడు. ఈ ప్రకటనకు దేశంలో సర్వత్రా హర్షం కానవచ్చింది. తన వాగ్దానాన్ని ఆయన బ్రిటిష్ ప్రధానికంటె బాగానే నిలుపుకొనగలడని ఇక్కడి ఆస్ట్రేలియన్లు నాకు చెప్పారు.

మరి విక్టోరియా ఉపఎన్నిక ఆస్ట్రేలియన్ ప్రజాభిప్రాయానికి దర్పణంగా పరిగణించాలా? ఏమో కొద్దిమంది తప్పితే ఆసియాలో కూడా కొట్లాడి జనం వియత్నామ్ యుద్ధం విషయంలో విక్టోరియా ఉపఎన్నికలో పాల్గొన్న పోలర్లవలెనే శంకిస్తున్నారనడం నిస్సందేహం. కాగా, వచ్చే ఎన్నికల వలితం ఆస్ట్రేలియాలో అధికార పక్షానికి కమువిస్తా చేయగలిగితే ఆశ్చర్యపడక్కరలేదు.

ఢిల్లీలో ప్రాక్పశ్చిమ నాటకోత్సవం

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

ఈనెల 24 వ తేదీనుంచి 30 వ తేదీ వరకు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ, యునెస్కో భారతీయ విభాగం వారి సహాయంతో భారతీయ నాట్య సంఘం ఆధ్వర్యాన ప్రాక్ పశ్చిమ నాటక గోష్ఠి, నాటకోత్సవాలు ఏర్పాటు చేయబడుతాయి.

ఇలాంటి గోష్ఠులు, నాటకోత్సవాలు ఇదివరకు కొన్ని మాత్రమే సాధ్యమయినవి. వదవసారి (అక్టోబరులో) భారతదేశంలో జరుగవలసిన ఇవన్నీ కాలం బలింపవలసినవి. అందుకు భారతీయ నాట్యసంఘం ఆధ్వర్యం వహిస్తున్నది.

ఈ గోష్ఠి నాటకోత్సవాలు రెక్టర్ శ్రీ పోమదెవిగిరి మొన్న పత్రికావిలేకరుల సమావేశంలో వివరించారు. ఇంటర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ను గురించి చెబుతూ, ఈసంస్థ 1948 లో ఏర్పడిందని, మిత్రరాజ్య సమితిలో భాగంగా వ్యవహరిస్తున్న యునెస్కోతో ఈసంస్థ అనుబంధింపబడిందని, దీనికి భారతీయ నాట్యసంఘం భారతదేశపు కాలా వ్యవహరిస్తున్నదని తెలిపారు.

ప్రాక్ పశ్చిమ నాటక గోష్ఠి అక్టోబర్ 24వ విజ్ఞాన భవన్‌లో భారత ఉపరాష్ట్రపతి అధ్యక్షత డాక్టర్ భర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తరువాత వారం రోజులపాటు జరిగేగోష్ఠిలో పశ్చిమ దేశ నాటక సంప్రదాయాలు, రీతులు, తూర్పుదేశాల నాటక సంప్రదాయాలు రీతులు, నాటకంలో రచన, సంగీతం, నృత్యం, నటన, రంగస్థల అలంకరణ, రంగాలంకరణ, వేషధారణ, ముద్రణ మొదలైనవాటిని గురించి నటులు, రచయితలు, దర్శకులు, ప్రొడ్యూసరు, ఇతర సాంకేతిక నిపుణుల పాత్ర, వారి సమస్యలను గురించి ప్రాక్ పశ్చిమ రంగస్థల సంప్రదాయాల సమన్వయం గురించి, నాటకశాల నిర్మాణం, వాటి వాస్తుశిల్పం గురించి, నాటకరంగ పురోభివృద్ధికి ప్రభుత్వాల కార్యక్రమాలను గురించి, ఇంకా నాటకరంగానికి సంబంధించిన ఇతర విషయాలను గురించి పేర్కొని కమిటీలు ఏర్పడి, అలాగే సామూహికంగాను గోష్ఠులు, దర్శనాలు జరుపుతాయి.

ముప్పై దేశాల ప్రతినిధులు

ఈ గోష్ఠిలో పాల్గొనడానికి, ప్రపంచంలో దాదాపు ఎనభై దేశాలకు ఆహ్వానాలు పంపించబడ్డాయి. దాదాపు ముప్పై దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నట్లు ఇప్పటివరకు తెలిసింది. ఆస్ట్రేలియా, అఫ్ఘనిస్తాన్, కంబోడియా, సిలోన్, చెకోస్లావాకియా, ఫ్రాన్సు, తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ, హంగరీ, ఇండోనేసియా, ఇరాక్, ఇజ్రాయిల్, జపాన్, లావోస్, మలేసియా, మంగోలియా, ఫిలిప్పీన్స్, పోలెండ్, సింగపూర్, థాయిలాండ్, టునీసియా, యుగోస్లావియా అరబ్ రిపబ్లిక్, ఉగండా, గ్రేట్‌బ్రిటన్, అమెరికా, సోవియట్ రష్యా, యుగోస్లావియా దేశాలనుంచి రంగస్థల నిర్వహణలోను, నాటకరచన, లోను, దర్శకత్వంలోను, పేరుపొందిన అనుభవజ్ఞులయిన వారు ఈ పదమూడు ప్రతినిధులుగా వస్తున్నారు. వీరికి ప్రఖ్యాత జర్మన్ దర్శకుడు "బ్రెష్" పరోక్షంయిని, నాటక రచయిత్రి అయిన డాక్టర్ (శ్రీమతి) కాత్రె రుథిత్రె వీరర్; ప్రెంచి నాటక దర్శకులలో పేరుపొందిన శ్రీ క్లాడ్ ఫ్లాన్‌సన్ అఫ్రికన్, పశ్చిమదేశాల నాటకరీతులలో సమన్వయం సాధించేందుకు, నూతన పద్ధతులను ప్రవేశపెట్టి పేరు తెచ్చుకొన్న టు పి పి యా యు వ రచయిత, దర్శకుడు అయిన శ్రీ చెరన్ అజ్మదార్, ఇంగ్లాండు నుంచి, "ఓథెలో వర్సస్ డాక్టర్" అనే యుద్ధంపై వ్రాసిన వ్యంగ్య నాటకానికి దర్శకత్వం వహించి సంప్రదాయ నాటక రీతులను ఛేదించి నూతన పోకడలతో, నూతన ప్రయోగాలను చేస్తున్న జపాన్ మారి శోన్ లిటిల్ వుర్; ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్‌స్టిట్యూట్ రష్యా శాఖకు అధ్యక్షుడు, నాటక రంగంలో అసమాన ప్రజ్ఞావంతుడుగా వెలిగి, నేడు ఏనాడు వుచ్చుకుంటున్న తలనొప్పిని శ్రీ మిఖైల్ జాన్ సోవియట్ రష్యా నుంచి ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్ష కార్యదర్శులు కుమారి రోసిమాండ్‌గిల్డరు. శ్రీ జీన్ దర్లాంతే - ఈ గోష్ఠిలో పాల్గొనడానికి వచ్చే విదేశ ప్రతినిధులలో కొందరు.

భారతీయ ప్రతినిధి వర్గం

దాదాపు ఇరవై అయిదు మంది గల భారత ప్రతినిధివర్గం ఈ గోష్ఠిలో పాల్గొంటుంది. భారతీయ ప్రతినిధి వర్గానికి ఈ నాట్యకళనే నంగీత, నాటక అకాడమీ అవార్డు పొందిన బెంగాలీ నటచక్రవర్తి శంభుమిత్ర నాయకుడుగా వ్యవహరిస్తారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ గోష్ఠికి నాటక రచయిత, ప్రయోక్త, కవి అయిన శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ప్రతినిధిగా వస్తున్నారు. వీరికితోపాటు ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘ కార్యదర్శి, భారతీయ నాట్యసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణమూర్తి ఈ గోష్ఠిలో పాల్గొంటారు. ప్రతినిధులు గాక, దాదాపు ఇరవైమంది వరిలింపబడగా కూడా ఆహ్వానించబడ్డారు. వీరుగాక ప్రత్యేకాహ్వానితులుగా శ్రీమతి రుక్మిణీదేవి అరుండేల్, శ్రీ దర్శనీర్ భారతి, శ్రీ పి.ఎల్. దేశపాండే, శ్రీ ఇక్బాల్ దత్, శ్రీ వృద్ధిరాజ్ కపూర్, శ్రీ అదితూర్జవాన్, శ్రీ రమేష్ మెహతా, శ్రీమతి త్రిప్తిమిత్ర, ప్రొ॥ పెనర్ పి. ఎస్ గిగ్, శ్రీ ఎస్. వి. సహస్రనామం, శ్రీ ఉదయశంకర్, శ్రీ టి. కె. పట్టమ్మగం మొదలయినవారు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

నాటకోత్సవం

ఈ ప్రాక్ పశ్చిమ నాటక గోష్ఠి వందిన్నరంలోనే, నాటకోత్సవం కూడా ఏర్పాటు చేయబడింది. ఈ విధంగా పశ్చిమ దేశాల ప్రతినిధులు, తూర్పు దేశాల నాటకరంగ సంస్థలు, అలాగే ఆసియాదేశాల ప్రతినిధులు, యూరపు, అమెరికా ఖండాలకు చెందిన రంగస్థల విశేషాలు తెలుసుకొనడానికి, అవగాహన చేసుకొనడానికి వీలవుతుంది. ఇదే సమయంలో - భారతీయ నాటక సంస్కృతి తెలియపరిచే నృత్య నాటకాలు వగైరా ఈ వారంరోజులు ఢిల్లీలో ప్రదర్శింపబడతాయి. కళాక్షేత్రం-అడయారు (మద్రాసు) వారు గీత గోవిందం; ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీ ఇందా కనకలింగేశ్వరరావు నాయకత్వాన భామాకలాపం, కూచిపూడి నృత్యనాటిక, కేరళనుంచి "కూడియాట్టం" పద్ధతిని "వ్యవస్థావావదత్" నాటకం, కశ్మీర్ శైలిలో "బుద్ధ విజ్ఞానోదయం" (శ్రీమతి వ్యాణాబీ శంకరాయి దర్శకత్వాన-అహమ్మదు) "దర్పణ" వారు "అక్షయ దర్పణ" అనే సంగీత నృత్యనాటిక, తెలంగాణనుంచి "మంత్ర" శైలిలో "పీరాలమవ్వ-అనే పీర నాటకం, శ్రీ శంభు మిత్ర దర్శకత్వాన రవీంద్రుని "రాజా" అనే నాటకం, గ్రీక నాటకమైన "రాజా ఓడిపస్" బెంగాలీలో ప్రదర్శిస్తారు. వీటికితోడు ఇండోనేసియానుంచి వస్తే జకర్తా వారి గ్రూప్ "రామాయణ" సంగీత నాటకాన్ని, జపాన్ "నో మూ రా కియోగెన్" అనే నృత్యాలు, ఆస్ట్రేలియా దళం "టింటూకీస్" అనే బొమ్మలాట భారత విద్యా మంత్రిత్వశాఖవారి ఆహ్వానంపై ఈ నాటకోత్సవాలలో ప్రదర్శిస్తారు.

జనవాక్యం

బి. ఎ. పరీక్షలలో ప్రయివేటు అభ్యర్థుల ఫలితాల ప్రకటన

ఈ సంవత్సరం జరిపిన బి. ఎ. డిగ్రీ పరీక్షల ఫలితాలు మూడు నెలల 15 రోజులకు ప్రచురించారు. ఆ యా పట్టెక్కులలో తప్పిన విద్యార్థులు అప్లికేషన్ ఫారాలకోసం వ్రాస్తే జవాబులు లేదు. పరీక్ష ఫలితాలు ప్రకటించి మూడు నెలలు అయినప్పటికీ ఆ మార్కుల షీటులమెంట్లు ఇంతవరకు పంపలేదు. అంటే పరీక్షలు జరిగిన ఆరు నెలల పిదప కూడ ప్రయివేటు అభ్యర్థులు తమ మార్కులను చూసుకొనలేకపోయారు. ఇది శోచనీయం. బి. ఎ. పరీక్షల మార్కులను వెంటనే అభ్యర్థులకు పంపవలసినదిగా ఆంధ్ర విశ్వవిద్యాలయంవారిని ప్రార్థిస్తున్నాము.

నేతులూరి లక్ష్మయ్య.
వరవరావుపేట.

* * *

చింతలపూడి, పోలవరం తాలూకాలలో క్షామపరిస్థితులు

చింతలపూడి, పోలవరం తాలూకాలలో గత నెలరోజులుగా వర్షాలు లేనందున మెరక పల్లాల పైర్లు అన్ని ఎండిపోయాయి. చెరువుల కింద కూడ నీరులేక పొలాలు నీటిని వాడకున్నాయి. మెరక పస్యాలు మొత్తంగానే వాడిపోతున్నాయి. దుక్కులుదాన్నాయికి నలబదివందలు ఉలవ, పొట్టి, అవసాలు అల్లవలేదు. మరి వక్షం కోతాలు వర్షాలు లేకుంటే దాదాపుమైన కరవు పరిస్థితులు గత సంవత్సరం కంటె ఎక్కువగా తలయెత్తి ప్రమాదంగా వుస్తున్నది. రైతులు ఇప్పటికే తిండికి అల్లాడిపోతున్నారు.

పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ సత్వర సహాయానికై ప్రభుత్వం తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుతున్నాము.

కోదాటి లక్ష్మీనరసింహారావు.
కార్యదర్శి, పశ్చిమగోదావరిజిల్లా జనవంతం, జీడిగుమిల్లి.

నంటుంబువియంత్రణ

సక్రమమైన చర్యకాదని జగద్గురు శంకరాచార్య విమర్శ

హైదరాబాద్, అక్టోబర్ 18 — కుటుంబ నియంత్రణ చర్య సక్రమమైనదికాదని జగద్గురు శంకరాచార్య మొన్న ఇక్కడ అభిప్రాయపడ్డారు.

భారతదేశంలో ముప్పైలక్షలవరకు కుటుంబ నియంత్రణను అవలంబించి పెడుతున్నట్లు తనకు తెలియదని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

హిందువుల కుటుంబ నియంత్రణ పద్ధతులద్వారా తమ కుటుంబాలను పరిమితం చేసుకొనే పక్షంలో ప్రపంచంనుంచి ఒక జాతి అదృశ్యం కాగల ప్రమాదమున్నదని, ఇండియా కూడా ఒక పాకిస్తాన్ కాగలదని అన్నారు.

వార్తలలోని వ్యక్తి

మార్షల్ టిటో

రేపు ఢిల్లీలో ప్రారంభం కానున్న అలీన రాజ్య సమావేశంలో పాల్గొనే మూడు దేశాల (అధినేతలలో మార్షల్ టిటో "సీనియర్ మోస్ట్". ప్రపంచచరిత్రలో ఆయనకు స్థానం సంపాదించిపెట్టిన అంశాలు మూడు వున్నాయి.



మొదటిది. ఎవ్వరి సహాయం లేకుండా దరిద్రతనానే పిరోదిత పోరాటం సరిపి యుగోస్లావియాను హిట్లర్ బందనం నుంచి ఆయన విముక్తి పొందాడు. రెండవది. సమైక్యం పేరుతో స్టాలిన్ తన ఉగ్రహరాజ్యాలను అణచివేయుతుండగా, కమ్యూనిస్టు ప్రపంచంలో ఆ నియంతను ఎదిరించి నిలబడగలిగిన మనతలక్కు టిటో కే దక్కింది. మూడవది - మెచుకుదిన యుగోస్లావియాను అదువితమైన పారిశ్రామిక దేశంగా రూపురేఖలు దిద్దగలిగిన కీర్తి ఆయనకే దక్కింది.

"టిటో" అన్నది ఆయన అసలు పేరు కాదు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో అది ఆయన పెట్టుకున్న మారు పేరు. అందువల్ల టిటో అంటే ఏమిటో ఎవరికీ తెలియదు. కొందరు అది ఒక సదరు పేరు అనుకున్నారు. మరికొందరు వంపుగా భావించారు. టిటో అంటే ఒక వదంతి అని 1944 లో "న్యూయార్క్ టైమ్స్" వ్రాసినదే ప్రచారంలో వుస్తున్నది. "Tito" అంటే "Third International Terrorist Organisation" అన్న పదాలలోని సంక్షిప్త నామమని కొందరు ప్రబుద్ధులు అన్నారు.

యుగోస్లావియాలో వాడి వ్యవహారేకోద్యమాన్ని నిర్వహించడానికి పారాచూట్ ద్వారా ఆ దేశంలోకి దిగిన ఒక బోయ్ స్కౌట్ పెట్టుకున్న మారుపేరే టిటో అని వేరొకొందరు తెలిపినగారు తలపోశారు. అరోజులలో టిటో పేరు పాశ్చాత్య దేశాలలో ఇంటింటా మార్మోగింది. ఆయన అసలు పేరు జోసెఫ్ టిటో.

మార్షల్ టిటో 1892 మే 25 క్రొటేషియా రాష్ట్రంలోని క్రుమోవాచ్ అనే గ్రామంలో ఒక పేద రైతు కుమారుడుగా జన్మించాడు. తన తిండిలేకపోయినప్పుడు అసేద బాలురికి చదువుకునే అవకాశ మెక్కడిది? అందువల్ల అతడు ప్రాథమిక విద్యాభ్యాసంతోనే చదువుకు స్వస్తిచెప్పవలసి వచ్చింది.

చిన్నప్పుడు టిటో కొంతకాలం పనిచేసి, మరికొంత కాలం వ్యవసాయంలో పనిచేశాడు. 15 సంవత్సరాల వయస్సులో లాకి వోయింలో క్లీనర్‌గా పనిచేశాడు. పనిహేడేళ్ల రాగానే ఒ

వియత్నాంపై రాజకీయ పరిష్కారసాధనకు అమెరికా సంసిద్ధత

జనరల్ అసెంబ్లీలో చర్చకు సమాధానమిస్తూ శ్రీ గోల్డ్‌బర్గ్ వివరణ

శాంతి చర్చలకు హానోయ్ అంగీకరిస్తే దాడులను నిలుపుదల చేయగలమని ఉద్ఘాటన

సైగాన్‌లో ఏడుగురు మంత్రుల రాజీనామా

న్యూయార్క్, అక్టోబర్ 19—

వియత్నాం సంక్షోభం గౌరవప్రదమైన పరిష్కారానికి దోహదం చేయగల ఏ ప్రతిపాదనలనైనా చర్చించడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు ప్రకటిస్తూ, శాంతి ప్రయత్నాలను బలపరచడానికి ముందుకు రావలసిందిగా నిన్న రాత్రి అమెరికా హానోయ్‌ను సవాలు చేసింది.

విదేశీ వ్యవహారాల సమితి జనరల్ అసెంబ్లీలో ఎనిమిది వ్యవహారాలపై జరిగిన చర్చలో పాల్గొంటూ అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వ వైఖరి సమయోచితమైనదని వివరించారు.

శాంతిపరమైన ప్రతిపాదనలు పంపుతూ వియత్నాం సంక్షోభం గౌరవప్రదమైన పరిష్కారానికి దోహదం చేయగల ఏ ప్రతిపాదనలనైనా చర్చించడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు ప్రకటించారు.

వియత్నాంలో శాంతి ప్రయత్నాలకు సహకరించడానికి అమెరికా సిద్ధమని ప్రకటించారు.

ఉత్తర వియత్నాంపై దాడులు నిలిపివేయడం వల్ల ఏర్పడిన పరిస్థితిని సద్వినియోగపరచుకుని శాంతి ప్రయత్నాలను బలపరచడానికి ముందుకు రావలసిందిగా నిన్న రాత్రి అమెరికా హానోయ్‌ను సవాలు చేసింది.

విదేశీ వ్యవహారాల సమితి జనరల్ అసెంబ్లీలో ఎనిమిది వ్యవహారాలపై జరిగిన చర్చలో పాల్గొంటూ అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వ వైఖరి సమయోచితమైనదని వివరించారు.

శాంతిపరమైన ప్రతిపాదనలు పంపుతూ వియత్నాం సంక్షోభం గౌరవప్రదమైన పరిష్కారానికి దోహదం చేయగల ఏ ప్రతిపాదనలనైనా చర్చించడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు ప్రకటిస్తూ, శాంతి ప్రయత్నాలను బలపరచడానికి ముందుకు రావలసిందిగా నిన్న రాత్రి అమెరికా హానోయ్‌ను సవాలు చేసింది.

ప్రభుత్వ బలాలకు స్వల్పవ్యత్యాసాలు కలిగాయని, వియత్నాంలో పరిస్థితి తెలియరాలేదని సైనిక ప్రతినిధి చెప్పారు.

విస్తృత మరి రెండు చోట్ల ప్రభుత్వ దళాలతో జరిగిన సంఘర్షణలలో 82 మంది ఉత్తర వియత్నాం సైనికులు, గెరిల్లాలు మరణించినట్టు ఆయన చెప్పారు.

సైనికపరంగా తిరిగి అమెరికా దాడులు

అమెరికా విమానాలు మరుసటి రెండు మాసాల విరామం తర్వాత నిన్న సైనికపరంగా దాడులు తిరిగాయి.

సైగాన్‌లో వియత్నాంలో గ్రేడ్ ప్రకారం సంభవించగా అయిదుగురు అమెరికన్‌లు గాయపడ్డారు.

ఉత్తర వియత్నాంపై దాడుల మందగతి

వాతావరణం సరిగా లేనందున నిన్న వరుసగా మూడవ రోజున కూడా అమెరికా విమానాలు ఉత్తర వియత్నాంపై దాడులను తగ్గించి దక్షిణ ప్రాంతంపై దాడులను కేంద్రీకరించినట్టు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాంపై దాడులలో మూడు విమానాలు విమగ్నమైవున్నప్పటికీ అవి నిన్నటి రోజున 16 స్థావరాలపై మాత్రమే దాడులు సాగించాయని ఆయన చెప్పారు.

ఏడుగురు దక్షిణ వియత్నాం మంత్రుల రాజీనామా

సైగాన్, అక్టోబర్ 19— దక్షిణ వియత్నాం ప్రధాని గుయెన్ కావోకి మంత్రివర్గంలోని ఏడుగురు సభ్యులు నేడు రాజీనామా చేశారు.

ఆర్థిక మంత్రి ఎ. టి. భాన్ తన రాజీనామా లేఖతో ప్రభుత్వంలో ఏర్పడిన విభేదాలు పరిష్కారం కావడం అసాధ్యమని తెలియజేశారు.

మరొక అమెరికన్ విమానం కూల్చివేత

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 19— ఉత్తర వియత్నాంలో మరొక అమెరికన్ విమానాన్ని (1500 వ విమానం) కూల్చివేసినట్టు నిన్న హానోయ్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ విమానాన్ని ఇందులో శుక్రవారం కూల్చివేసినట్టు, ఆ తర్వాత మరి మూడు విమానాలను కూడా విధ్వంసం చేసినట్టు ఆ వార్తాసంస్థ వెల్లడించింది.

అరబ్ రిపబ్లిక్, ఇండియాల మధ్య స్నేహసంబంధాలు

శ్రీ కామరాజ్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— ఇండియా, అరబ్ రిపబ్లిక్‌ల తమతమ అవసరాలను సమర్థవంతంగా పరస్పరం మార్చుకోవడం అవసరమని, దీనివల్ల ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా పటిష్ఠంగా గలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

"అరబ్ సోషలిజం" అన్న గ్రంథానికి శ్రీ కామరాజ్ ఉపోద్ఘాతం వ్రాస్తూ ఇండియా లేనే బహుళరాష్ట్ర ఎకనమిక్ కూడా వ్యవసాయమే ప్రధానంగాగల దేశమని, సోషలిస్టు తరహా వ్యవస్థస్థాపనకు యత్నిస్తున్నదని తెలిపారు.

ఈ కారణంగా ఈ రెండు దేశాలు ఒకదాని అభివృద్ధివల్ల మరొకదానికి ఆసక్తి వున్నదని వివరించారు.

ఈ రెండు దేశాలమధ్య స్నేహసంబంధాలు పటిష్ఠంగా వుండడానికి చాలా కారణాలున్నవని ప్రసంగంలో ఉద్రిక్తతలను, సంఘర్షణలను సడలించి, శాంతికి దోహదం చేయాలన్నదివాటిలో ముఖ్యమైనదని కామరాజ్ తెలిపారు.

ఈ ఐక్యసాధనకు నెహ్రూ, నాసర్‌ల టిటోతో కలిసి దీర్ఘకాలంపాటు యత్నించారని ఆయన అన్నారు.

చైనా యుద్ధ పన్నాహాలు ఆత్మరక్షణకేనట

జపాన్ పార్లమెంటు సభ్యుని అభిప్రాయం

వాషింగ్టన్, అక్టోబర్ 19— చైనీయులు అణ్వస్త్రరక్షణకోసమే యుద్ధసన్నాహాలు చేస్తున్నారని తాను భావిస్తున్నట్టు జపాన్ పార్టీషింటు సభ్యుడు మసూమీ ఇషాకి తెలిపాడు.

చైనాలో నాలుగు వారాలపాటు గడిపిన ఇషాకి టోక్యోలో ఒక అమెరికన్ వార్తా సంస్థకిచ్చిన జరిగిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చైనాకు యుద్ధం ప్రారంభించే శక్తి లేదని, దూకుడుతనం జరపడానికి గడిచిన అర్థశతాబ్దం దాటిపోయిందని అన్నారు.

చైనాకు రష్యాపట్ల వున్నంత విరోధభావం అమెరికాపై లేదని ఆయన చెబుతూ టోయిట్ రివిజనింగా చైనీయులు పేర్కొంటున్న రష్యన్ విధానాలవల్ల వారి శత్రుభావాన్ని తక్కువగా అంచనా వేయరాదన్నారు.

చైనా సైనికులను గురించి మీ అభిప్రాయమేమిటని అడిగినందుకు ఇషాకి సమాధానమిస్తూ ఆధునిక ఏ సైనికులైనా ఎటువంటి సైన్యమయినా తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటారన్నారు.

చైనా సైనికులు గెరిల్లా యుద్ధంలో బాగా శిక్షణ పొందారని, దాటికి కోడు పెద్దతనపు సైనిక సంపద వున్నదని అన్నారు.

అయితే చైనా అయుధసామగ్రి పురాతనమైనదని ఆధునిక పద్ధతులకు తగినది కాదని చెప్పారు.

దాటికి ఆధునిక ఆయుధాలు వుండి తీరుతుందని, కాని తమకు దాటిని చూపలేదని ఇషాకి అన్నారు.

మీరు పరిశీలించిన విషయాలను బట్టి చైనా మంచి ఏ మేరకు ప్రమాదం వున్నదని మీకు తోచిస్తున్నారు? అని అడగగా ఎవరికైనా చైనా దాడి చేసే అవకాశాలు తక్కువన్నారు.

చైనా దూకుడుగాంపై ఎవరు దండెత్తకుండా ప్రతిమలించడానికి దాని సన్నాహాలు చేసుకుంటున్నారని, ఇదేగాక గెరిల్లాలు దీర్ఘకాలంపాటు పోరాటం సాగించగలరని, యూనిఫాంలు వల్ల ఇది సాధ్యం కాదని దాని భావిస్తున్నారని అన్నారు.

అమెరికాతో యుద్ధం అనివార్యమని చైనీయులు చెప్పడాన్ని గురించి మీరేలా భావిస్తున్నారని అడగగా ఇషాకి సమాధానమిస్తూ అమెరికనులు తక్కువగా అతిశయపడే మాట్లాడతారని, అది ఒక కాగితం పులి అనిఅభివర్ణిస్తారని, అయితే చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ తనతో మాట్లాడుతూ అమెరికా చైనాపట్ల కొంత ఉదాసీనతతో వుందని, చైనాపట్ల అమెరికా తనకు అలీయమైన శత్రువుగా తలచినందున, కనుక పీటమధ్య యుద్ధం సంభవించే అవకాశం లేదని చెప్పారన్నాడు.

ఆహారం బిల్లులో సవరణ

అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించే సూచన

న్యూయార్క్, అక్టోబర్ 19— శాంతి కోసం ఆహారం బిల్లు విషయంలో ప్రస్తుతం పెండింగులోవున్న సవరణను అమెరికా ప్రతినిధులసభ ఆమోదిస్తే ఇండియాకు ఈ బిల్లుతో వాణిజ్య సంబంధాన్ని వాషింగ్టన్ నుంచి ఆహారధాన్యాలు పంపించే అవకాశం వుంటుంది.

అమెరికా ప్రతినిధుల సభ సెనేట్ సమావేశంలో గత రెండు వారాలుగా ఈ బిల్లుపై ప్రతిష్ఠంభన ఏర్పడింది.

బిల్లు న్యూయార్క్ టైమ్సు పత్రిక ఒక వార్త ప్రచురిస్తూ ఇప్పుడు రూపొందిస్తున్న రాజీ పథకం ప్రకారం ఉత్తర వియత్నాం, క్యూబాలతో వాణిజ్యాన్ని సాగించే దేశాలకు ఆహారధాన్యాల సహాయం ఒప్పేందుకు వీలుగలదని, అయితే యుద్ధవిరమణకాలమ క్యూబాకు విక్రయించిందని దేశాలకు సహాయంచేసేవిషయంలో ప్రెసిడెంటుకు విచక్షణాధికారం వుండగలదని తెలిపింది.

ఈ రాజీ ప్రతిపాదనను కొద్దిరోజులక్రితం ప్రతినిధుల సభ త్రోసివేసింది. కాని బిల్లును సవరించాలని ఒత్తిడులు వచ్చినకారణంగా ఈ రాజీ ప్రతిపాదనను ఆమోదించడానికి రిపబ్లికన్‌లు ఇప్పుడు సుముఖంగా వున్నారని, ఇది ఆమోదించబడవచ్చునని భావిస్తున్నారు.

బ్యాంకాక్‌లోని బుద్ధ దేవాలయాన్ని వైస్-ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్ సందర్శించారు

ఇండో-జపాన్ అధికారుల సమావేశం

టోక్యోలో 28 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితివల్ల ఉత్పన్నమైన సమస్యలు, ఉభయులకు ఆసక్తికరమైన తదితర అంశాలను గురించి ఇండియా, జపాన్ అధికారులు అక్టోబర్ 28 నుంచి నవంబర్ ఒకటవ తేదీవరకు టోక్యోలో చర్చిస్తారని జరగనున్నదని నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఈ చర్చలలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. ఎస్. రూ నాయకత్వం వహిస్తారు. ఈ ప్రతినిధివర్గంలో మిగతా సభ్యులు వీరు: టోక్యోలో భారత రాయబారి శ్రీ వి. ఎస్. హెచ్‌వి. త్యాల్జీ, విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. ఎస్. మెహతా.

జపాన్ ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ మంత్రి శ్రీ మొబుహికో ఉషిబా నాయకత్వం వహిస్తారు.

వీరికి ఒకసారి అధికార స్థాయిలో సమావేశాలు జరపాలని రెండు దేశాల ప్రభుత్వాలు గత సంవత్సరం అంగీకరించాయి.

1965 అక్టోబర్‌లో జరగవలసిన సమావేశం ఇండో-పాక్ యుద్ధం అప్పుడు జరగలేదు. అది ఈ ఏడాది మార్చిలో జరిగింది.

రెండు కొత్త రాజ్యాలకు ఐక్యరాజ్యసమితి సభ్యత్వం

న్యూయార్క్, అక్టోబరు 19— ఐక్యరాజ్యసమితిలో 120, 121 వ సభ్యదేశాలుగా బొటిస్వానా, లెసోతోలను చేర్చుకోవాలన్న ప్రతిపాదనను మిస్టర్ జనరల్ అసెంబ్లీ అంగీకరించింది.

ఈ రెండు దేశాలు ఇంతకు పూర్వం బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా వుండేవి. అవి రెండు వారాలక్రితం స్వతంత్రరాజ్యాలుగా అవతరించాయి.

(1 వ పేజీ తరువాయి)

విధానం పాత్రను గురించి కూడా వీరు చర్చించవచ్చు.

ముగ్గురు నాయకుల చర్చలు ముగిసిన తర్వాత ఛత్రే సోవియట్ సంయుక్త ప్రకటన వెలువడవచ్చు.

ప్రభుత్వాధినేతల సమావేశంలో పాటు ఇతర స్థాయిలలో కూడా చర్చలు జరుగుతాయి.

యుగోస్లావియా ప్రతినిధి వర్గంలో 30 మందిసభ్యులు అరబ్ రిపబ్లిక్ భారత ప్రతినిధి వర్గాలలో 30 మంది సభ్యులు, అరబ్ రిపబ్లిక్, భారత ప్రతినిధి వర్గాలలో నలభైమంది చొప్పున సభ్యులు వుంటారు.

"యువతరంలో నైరాశ్యమే విద్యార్థుల అలజడికి మూలం"

నాయకులు కూడా ఆదర్శప్రాయమైన జీవితం గడపాలని రాష్ట్రపతి ఉద్బోధ

అహమదాబాద్, అక్టోబర్ 19—

యువతరంలో కానవస్తున్న నైరాశ్యం నాయకులు సృష్టించిన ఆందోళన వాతావరణం విద్యార్థుల అలజడికి దోహదంచేసినట్టు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

విద్యార్థుల అలజడుల నివారణకు మార్గం విద్యావ్యవస్థలను మార్చివేయడం కాదని, యువకులకు ఆధ్యాత్మిక దృక్పథం కల్పించడంద్వారా సాధ్యమని రాష్ట్రపతి అన్నారు.

నాయకులు ఆదర్శప్రాయమైన జీవితం గడపడంద్వారా యువకులలో మానవ విలువలు కలుగుతాయని ఆయన అన్నారు.

46 సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ ఇదే రోజున స్థాపించిన గుజరాత్ విద్యాపీఠం 19 వ స్నాతకోత్సవంచేస్తు రాష్ట్రపతి పై హెచ్చరిక చేశారు.

దేశంలో ఆందోళనల వాతావరణం వున్నదని, విద్యార్థుల అలజడులకు కొంత వరకు అదే కారణమని రాష్ట్రపతి తెలియుతూ నాయకుల చర్యలనే విద్యార్థులు అనుకరిస్తారు తీరుకొంటారన్నారు.

తన జీవిత కాలంలో హెచ్చుభాగం తాను అధ్యాపకుడుగా వున్నందున విద్యార్థులు అర్థంచేసుకోవలని తనకు తెలుసునని, త్యాగబుద్ధి, కష్టాలను ఓర్చుకోవడం వారిలో వుంటాయని రాష్ట్రపతి చెబుతూ విద్యార్థులలో ఏవైనా లోపాలుంటే అది దోషం మనదే నన్నారు.

విద్యార్థుల సమస్యలు చర్చిస్తూ, ఇటీవలి ఆందోళనలకు వారు కూడా బాధ్యులేనన్నారు.

తమ వ్యవహారాలలో పోలీసులు జోక్యం చేసుకోవడానికి, తమకు తోచినట్టు వ్యవహరించడానికి విద్యార్థులు చెబుతున్నట్టు రాష్ట్రపతి పేర్కొంటూ మహత్తర విప్లవ కారణాలైనవి గా దీక్షి బోధనలను వారికి గుర్తుతెచ్చి దౌర్జన్య పద్ధతులలో స్వాతంత్ర్యాన్ని సాధించడానికి తాను అంగీకరించ దోషని మహాత్ముడు చెప్పారన్నారు.

మన విద్యార్థులు జాతిపిత బోధనలను గౌరవించి హింసాయుత చర్యలు పరిహరించాలని ఆయన అన్నారు.

విద్యాసంస్థలలో రాజకీయ హెచ్చుగా వున్నందున ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య సామ్య హృత్యం తగ్గిపోతున్నదని రాష్ట్రపతి చెబుతూ విద్యార్థులలో పరిపక్వత ఏర్పడాలంటే ఈ సామ్యహిత్వం అవసరమన్నారు.

విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి విశ్వవిద్యాలయాల సంఖ్యను పెంచినందున ప్రయోజనం వుండదోదని రాష్ట్రపతి హెచ్చరించారు.

దేశంలో తాండవిస్తున్న దారిద్ర్యాన్ని గమనించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ దీనివల్ల కలుగుతున్న తన కార్యక్రమం అయిన స్వదేశం విలపించాడు.

1941 జూలై నాలుగవ తేదీ యుగోస్లావియా ప్రజల చరిత్రలో చరిత్రాత్మకమైన దినం. హిట్లర్ ఆక్రమణ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయవలసిందిగా మార్షల్ టిటో ఆ రోజున యుగోస్లావియా ప్రజలకు కరపత్రం పూరించాడు. ఆ తిరుగుబాటు రెండు సంవత్సరాలలో యుగోస్లావియా నుంచి హిట్లర్ పాలనకు స్వస్తి చెప్పింది.

స్టాలిన్ కబంధ హస్తాలనుంచి విడదీసిన టిటోకు అప్పటికే ప్రపంచాన్ని ఆకర్షించిన నెహ్రూ అలీనవిధానం నచ్చింది. మార్క్సిజం, వాషింగ్టన్ రోడ్డుకాక, ఇవి మూడవ దారిగా కనిపించినందున టిటో మార్క్సిజానికి స్వస్తిచెప్పి, అలీనవిధానాన్ని అవలంబించాడు. నెహ్రూతో ఆయనకుగల ఆదర్శ సామ్యం వారిద్దరిమధ్య గాఢమైత్రిగా రూపొందింది. టిటో లోగడ రెండుసార్లు, 1954 లోను, 55 లోను ఇండియా వచ్చారు. నెహ్రూ మరణానంతరం అలీన విధానానికి అయిన మూలస్తంభంగా వుంటున్నారు.

మార్షల్ టిటో వయస్సు 74 సంవత్సరాలు.

— టి

మైసూరు-కేరళ సరిహద్దు వివాదం

ఏకసభ్య సంఘం పరిశీలించాలన్న నిర్ణయం అనుచితమని కేరళ ఎం. పి. ల తీర్మానం

తిరువనంతపురం, అక్టోబర్ 19—

మైసూరు-కేరళ సరిహద్దు వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌కు నివేదించినందుకు కేరళకు చెందిన పార్లమెంటు సభ్యులు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

కేరళలో ప్రజా ప్రభుత్వం అధికారానికి వచ్చేవరకు కేరళకు సంబంధించిన ఏ అంశాన్ని పరిశీలించవద్దని కమిషన్‌కు సూచించాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు.

కేరళ గవర్నర్ వలహోదారులతో ఈ పార్లమెంటు సభ్యులు విన్న ఇష్టాగోష్ఠిగా సమావేశం జరిపారు.

వీరొక తీర్మానం ఆమోదిస్తూ కేరళలో ప్రజాప్రభుత్వం లేని సమయంలో ఈ కమిషన్‌ను నియమించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన రాష్ట్రానికి చాలా అన్యాయం చేసినదని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి చర్చించే సమిత్తం ఈ పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

సమావేశానంతరం గవర్నర్ వలహోదారు శ్రీ ఎస్. జి. ఎస్. రామదారి పత్రికల వారితో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుల కేసిన తీర్మానం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదన్నారు.

కేరళకు చెందిన 22 మంది సభ్యులలో 12 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. గవర్నర్ వలహోదారులు శ్రీ రామదారి, శ్రీ ఆర్. ప్రసాద్‌లు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పట్టాయక్ కూడా హాజరయ్యారు.

కాంగ్రెసుకు చెందిన శ్రీ చెరియన్ కప్పన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.

కాసరగోడ్‌లో సంఘర్షణలవల్ల కూడా పార్లమెంటు సభ్యుల ఆందోళన వెలిబుచ్చారు.

ఒకేదాన సరిహద్దు వివాదానికి శాంతియుతంగా కృషి జరగాలిగాని దౌర్జన్య పద్ధతులలో కాదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

కె. ఎం. జార్జి వ్యాఖ్య

కేరళ తిరుగుబాటు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. ఎం. జార్జి విన్న ఒక ప్రకటనలోనూ మైసూరు - కేరళ సరిహద్దు వివాదం పరిశీలనకు కేంద్రప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను కేరళ వాదాన్ని పూర్తిగా విచారించడానికి వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడబోయే రాష్ట్రప్రభుత్వానికి అవకాశ మివ్వాలన్నారు.

కేరళలో ప్రజా ప్రభుత్వం లేని ఈ సమయంలో ఈ విషయాన్ని పరిశీలించి ఏకీభవించడం ఉచితం కాదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఎస్. ఎస్. పి. అధ్యక్షుని ప్రకటన

మైసూరు-కేరళ సరిహద్దు సమస్య పరిశీలనకు ఏక సభ్యసంఘం నియామకం కేరళ ప్రజలకు ఆమోదయోగ్యంకాదని ఎస్.ఎస్.పి అధ్యక్షుడు శ్రీ దామోదరన్ పొట్టి తెలిపాడు.

కేరళ మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వంలో మంత్రిగావున్న ప్రొఫెసర్ జోసెఫ్ ముండస్సేరి ఒక ప్రకటనచేస్తూ కేరళకు జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొనడానికి రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ సమైక్య కృషి సాగించాలన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కె. పి. అబ్రహాం విన్న ఎన్నికలలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను కేరళ వాదాన్ని పూర్తిగా విచారించడానికి వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడబోయే రాష్ట్రప్రభుత్వానికి అవకాశ మివ్వాలన్నారు.

కేరళలో ప్రజా ప్రభుత్వం లేని ఈ సమయంలో ఈ సమస్యను పరిశీలించి ఏకీభవించడం ఉచితం కాదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్ కూడా కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు.

కేరళ-మైసూరు సరిహద్దు సమస్యను పునఃపరిశీలించవలసిన అవసరం ఎంత మాత్రం లేదు రాష్ట్ర ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కోయ వ్యాఖ్య చేశారు.

ఆకాశవాణిపై వైస్‌ఛాన్సలర్ల విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— చైనాలో రెడ్ గార్డులకు సంబంధించినవార్తలను ప్రసారం చేస్తున్నందుకు ఆలిండియా రేడియోను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు మొన్న విమర్శించారు.

దేశంలో విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన వార్తలకు పత్రికలు, రేడియో హెచ్చు ప్రాముఖ్యనివ్వడాన్ని కూడా వారు విమర్శించారు.

(2 వ పేజీ తరువాయి)

సుదూర ప్రాంతాలతో వార్తా సంబంధాలు

వచ్చే బడ్జెటులో అభివృద్ధిచెందగలవని కేంద్ర మంత్రి వివరణ

కలకత్తా, అక్టోబర్ 19— రాబోయే ఏడు సంవత్సరాలలో దూరప్రాంతాల వార్తా సంబంధాల రంగంలో అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి చేరుకోగలదని వార్తా సంబంధాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటించారు.

కలకత్తా-షిలాంగ్ మైక్రోవేవ్ టెలికమ్యూనికేషన్సు లింకుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సత్యనారాయణ సిన్హా ఒక్క ఆర్థికాభివృద్ధికేగాక దేశరక్షణ దృష్ట్యాకూడా దూరప్రాంత వార్త సంబంధాల అభివృద్ధి చాలా అవసరమని పేర్కొన్నారు.

ప్రస్తుతం దెబ్బతిరిగి ప్రధాన నగరాలకు గౌహతి, షిల్లాంగ్‌లతో కొత్త లింకుల వల్ల వార్తా సంబంధాలు ఏర్పడుతాయి. తరువాత తేజపూర్, జోర్హాట్, దిబ్రూగఢ్, టిన్ సూకియా నగరాలతో సంబంధాలు నెలకొల్పుతారు.

వార్తల ప్రణాళిక కాలంలో 1500 కిలోమీటర్ల మేరకు మైక్రోవేవ్ వార్తా సంబంధాలను ఏర్పాటు చేయనున్నామనీ, ఇవ్వరు అండర్‌గ్రౌండ్ ఉద్దాంపూర్ జమ్మూ, శ్రీనగర్‌లతో మైక్రోవేవ్ లింకు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నవని శ్రీ సత్యనారాయణ సిన్హా తెలియజేశారు.

ఢిల్లీ-శ్రీనగర్ మధ్య, ఢిల్లీ-జమ్మూ, జమ్మూ-శ్రీనగర్ మధ్య ట్రంక్ డయలింగ్ సౌకర్యాలలో వార్తా సంబంధాలు ఏర్పాటుచేస్తారు.

పూనా-సికింద్రాబాద్, ఢిల్లీ-జయపూర్‌ల మధ్యకూడా మైక్రోవేవ్ వార్తా సంబంధాలు నెలకొల్పుతారు.

(1 వ పేజీ తరువాయి)

అన్యాయాన్ని ఎదుర్కొనడానికి రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ సమైక్య కృషి సాగించాలన్నారు.

ఒకేదాన సరిహద్దు వివాదానికి శాంతియుతంగా కృషి జరగాలిగాని దౌర్జన్య పద్ధతులలో కాదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

కె. ఎం. జార్జి వ్యాఖ్య

కేరళ తిరుగుబాటు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. ఎం. జార్జి విన్న ఒక ప్రకటనలోనూ మైసూరు - కేరళ సరిహద్దు వివాదం పరిశీలనకు కేంద్రప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను కేరళ వాదాన్ని పూర్తిగా విచారించడానికి వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడబోయే రాష్ట్రప్రభుత్వానికి అవకాశ మివ్వాలన్నారు.

కేరళలో ప్రజా ప్రభుత్వం లేని ఈ సమయంలో ఈ విషయాన్ని పరిశీలించి ఏకీభవించడం ఉచితం కాదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఎస్. ఎస్. పి. అధ్యక్షుని ప్రకటన

మైసూరు-కేరళ సరిహద్దు సమస్య పరిశీలనకు ఏక సభ్యసంఘం నియామకం కేరళ ప్రజలకు ఆమోదయోగ్యంకాదని ఎస్.ఎస్.పి అధ్యక్షుడు శ్రీ దామోదరన్ పొట్టి తెలిపాడు.

కేరళ మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వంలో మంత్రిగావున్న ప్రొఫెసర్ జోసెఫ్ ముండస్సేరి ఒక ప్రకటనచేస్తూ కేరళకు జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొనడానికి రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ సమైక్య కృషి సాగించాలన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కె. పి. అబ్రహాం విన్న ఎన్నికలలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను కేరళ వాదాన్ని పూర్తిగా విచారించడానికి వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడబోయే రాష్ట్రప్రభుత్వానికి అవకాశ మివ్వాలన్నారు.

కేరళలో ప్రజా ప్రభుత్వం లేని ఈ సమయంలో ఈ విషయాన్ని పరిశీలించి ఏకీభవించడం ఉచితం కాదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్ కూడా కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు.

కేరళ-మైసూరు సరిహద్దు సమస్యను పునఃపరిశీలించవలసిన అవసరం ఎంత మాత్రం లేదు రాష్ట్ర ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కోయ వ్యాఖ్య చేశారు.

దేశ సమైక్యతా దినము

"మాతృదేశ స్వాతంత్ర్యాన్ని, దేశ సమైక్యతను కాపాడడానికి సంఘర్షణ ఎన్నాళ్ళు కొనసాగినా, ఎన్ని కష్టాలను ఎదుర్కొన వలసి వచ్చినా, ఎన్నిత్యాగాలను చేయవలసివచ్చినా, దీక్షతో కృషి చేసితీరుతామనే మన దేశప్రజల దృఢనిశ్చయాన్ని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

దేశ పటిష్ఠతకూ, దేశ సమైక్యానికీ ఒక నిశ్చయముతో కృషిచేస్తానని ప్రతిజ్ఞ తీసుకొంటున్నాను."

(దేశ సమైక్యతా దినమైన అక్టోబర్ 20 వ తేదీన తీసుకోవలసిన ప్రతిజ్ఞ)

మనదంతా ఒకటే దేశం
మనమంతా ఒకే ప్రజ

DA 66/365

దేశ సమస్యలకు సత్వర పరిష్కారం

హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా వివరణ

విద్యార్థుల అల్లర్లపై కాంగ్రెసు ఎం. పి. ల రెండవరోజు చర్చ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ విద్యార్థుల సమస్యలకు మాత్రమే గాక దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికి పరిష్కారమార్గం కనుగొనవలసివున్నదనిఉద్ఘాటించారు.

అతికారుణ శీఘ్రగతిని పరిష్కారమైన చర్యలు గైకొనడం అవసరమని తాను భావిస్తున్నట్లు శ్రీ నందా చెప్పారు.

ప్రజల ప్రళయంచే రీతిని అతికారుణ అతురణ సార్వత్రమైన చర్యలు గైకొనాలని శ్రీ నందా హెచ్చరించారు.

రాజధానిలో కాంగ్రెసు ఎం. పి. ల నేడు రెండవ సమావేశమై విద్యార్థుల అల్లర్లు, తదితర సమస్యలను గురించి చర్చించారు. ఈ సమావేశానికి 46 మంది సభ్యులు హాజరైనారు.

పార్టీ కార్యదర్శి శ్రీ రఘువీర్ సింగ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పలువురు సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

జనరల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పక్షాలు ప్రస్తుత పరిస్థితిని తమ ప్రయోజనాలకోసం వినియోగించుకొంటున్నవని పలువురు సభ్యులు విమర్శించారు.

ప్రస్తుతరాజకీయ పరిస్థితులకు విద్యార్థులకు స్వాతంత్ర్యానికి పూర్వం అతరంగారు పడిన బాధలు, వారు చేసిన త్యాగాలు తెలియనివి, విద్యార్థులను ఉత్తేజితులను చేసే నాయకత్వం లేదన్న అభిప్రాయాన్ని సభ్యులు వెలిబుచ్చారు.

దేశంలో అస్థిరత లేకుండా ఉండాలంటే కాంగ్రెసు పార్టీ ఈ ఎన్నికలలో విజయం పొందాలని శ్రీ నందా అన్నారు. దానికై శ్రీ వి. కె. పి. విస్తృత మాట్లాడుతూ మన కృషి కేవలం [illegible] అలో విజయసాధనకు మాత్రమే పరిమితం వుండరాదని అన్నారు. శ్రీ నందా అభ్యర్థనకి సమాధానం చెబుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ సవ్యంగా పనిచేయాలంటే ఎన్నికలలో కాంగ్రెసు విజయం పొందాలని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు, విదేశాలనుండి రానున్న ప్రమాదాలను ప్రతిఘటించడానికి కాంగ్రెసు పార్టీ అధికారంలో వుండడం అవసరమని శ్రీ నందా స్పష్టంచేశారు.

త్రిసూత్ర పథకం

ప్రస్తుత సమస్యల పరిష్కారానికి శ్రీ నందా మూడు సూత్రాల పథకాన్ని సూచించారు.

1. తక్షణ సమస్యలను అగ్నిమాపకదళం వారు మంటలను చల్లార్చడానికి ఏ విధంగా కృషిచేస్తారో ఆ ప్రాతిపదికపై పరిష్కరించాలి. ధరల పెరుగుదలతండి ఆర్థిక సమస్యలపై ప్రజల ఆందోళన చెస్తున్నారు. ఆహార సూత్రాల కొరతవల్లకూడా ఆందోళన చెలరేగింది. ఇట్టి సమస్యలను అక్కడికక్కడ పరిష్కరించాలి. ప్రజలకు తగు సహాయం అందజేయాలి.

2. తాము న్న సమస్యలను గురించి ముందుగా హెచ్చరికచేసే పద్ధతి వుండాలి. ఆ సమస్యలు పెద్దవై వాటివల్ల అల్లర్లు చెలరేగక ముందే వాటిని పరిష్కరించాలి. ఇందుకు పార్లమెంటు సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల సహకారంతో పని చేయాలి.

3. ప్రజల భావనలు అవగాహన చేసుకోవాలి. వారిలో విశ్వాసాన్ని నెలకొల్పే విధంగా వారితో కలసి పనిచేసి పనిచేయాలి. తమ సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెసుపార్టీ అవసరమైన కృషి చేయగలదన్న విశ్వాసాన్ని వారిలో సృష్టించాలి. ఇందుకు పరిపాలనలోను రాజకీయ జీవితంలోను కాంగ్రెసువాదులు ఆదర్శప్రాయంగా వుండాలి.

విద్యార్థుల అల్లర్లు

విద్యార్థుల అల్లర్లకు గల కారణాన్ని వివరిస్తూ పెక్కు సమస్యలవల్ల తగుశ్రద్ధ గైకొనాలని రద్దారా వచ్చినకుడా మెళగువడగలవని శ్రీ నందా చెప్పారు.

ప్రస్తుత అల్లర్లకు రెండు కారణాలు కలవని ఆయన అన్నారు. ఇవి కొత్తవి కాకపోయినా కొత్త దూషం దాల్చాయని శ్రీ నందా వివరించారు.

శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు :

"విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం ప్రబలింది. అతికారులను లెక్కచేయకపోవడం, దేశంలో హింసాదౌర్యములు పెరగడం పెరిగింది. వర్గవర్తన, శాంతి భద్రత చర్యలు ఈనాడు ఏ రంగంలోను ప్రదర్శనం చేయడం, ప్రస్తుతం వున్న ఆర్థిక పరిస్థితి, తమకు న్యాయం చేకూరడం లేదు అనే ఈ దోరణులకు దోహదకారులయింది. నైతిక విలువలు దిగజారినవి. తిండికు చేరలకు పొంతనలేకుండా పెరుగుతుంది. విద్యార్థులలో నైరాశ్యం అభివృద్ధి అయింది. విద్యా [illegible]

సుప్రీం కోర్టు తీర్పు దృష్ట్యా లోపలి పద్ధతులను పునఃపరిశీలించడానికి కార్యక్రమాన్ని రూపొందించడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన వల్ల తాత్కాలికంగా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. రామానుజం హర్షం ప్రకటించారు.

పరిహద్దు వివాదం పరిశీలనకు ఏకవక్ష్య సంఘం

శ్రీ నిజలింగప్ప హర్షం

బెంగుళూరు, అక్టోబర్ 19—

మైసూరు - మహారాష్ట్ర, మైసూరు - కేరళ పరిహద్దు సమస్యల పరిశీలనకు శ్రీ మెహర్‌చంద్ మహాజన్‌ను ఏక సభ్య కమిషన్‌గా నియమించినందుకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హర్షం వెలిబుచ్చారు.

ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ఈ నియామకం తనకు సంతోషం కలిగించినదన్నారు.

ఈ కమిషన్ నియామకాన్ని మహారాష్ట్రలో ఎవరూ ప్రతిఘటించడం లేదని ఆయన అన్నారు.

ఇలా కమిషన్ నియామకం వల్ల వచ్చే ఎన్నికలలో వటిణామా లేదా వుండగలదని ప్రశ్నించగా శ్రీ నిజలింగప్ప సమాధానమిస్తూ మహారాష్ట్రలోగాని, మైసూరులోగాని ఎట్టి తుచ్ఛరిణామాలు వుండడానికి అవకాశాలు లేవన్నారు.

మధుమేహానికి, హృద్రోగానికి సంబంధం వున్నదా?

లండన్, అక్టోబర్ 19— మధుమేహానికి, హృద్రోగానికి దగ్గర సంబంధం వున్నదా? మధుమేహ వ్యాధిపీడితులకు హృద్రోగం మలంగా రావడానికి అవకాశం వున్నదా?

ఈ విషయాన్ని పరిశోధించడానికి "వెల్‌కమ్ ఫౌండేషన్"వారు కొంత నిధిని మంజూరు చేశారు. నిధి పరిశీలించిన 250 మందిలో రాలామంది విషయంలో మధుమేహానికి, హృద్రోగానికి సంబంధం వున్నట్టు తేలిందట.

చైనా సాంస్కృతిక విప్లవం పరిణామాలు

వివిధ కమ్యూనిస్టు దేశాల నాయకుల చర్చలు

మాస్కో, అక్టోబర్ 19 — రహస్యంగా సమావేశమైన కొమ్మిది కమ్యూనిస్టు దేశాల నాయకులు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపై చైనా సాంస్కృతిక విప్లవం పరిణామాలను గురించి, హనోయికి రష్యా సహాయం అందచేయడానికి చైనా అవరోధాలు కల్పించడాన్ని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ కొమ్మిది దేశాల నాయకులు శిఖరాగ్ర సభ మాస్కో వెలువల జరుగుతున్నట్లు ఇతరులకు చెప్పబడుతున్నది.

ఈ సమావేశంలో రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో పాల్గొంటున్నారు. మిగతా దేశాల పార్టీఅధినేతలూ, ప్రధానులూ, రక్షణ మంత్రులూ పాల్గొంటున్నారు.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా విన్న కొన్ని వ్యాసాలు ప్రచురిస్తూ పీకింగ్ రాజకీయ విధానాలను మెజారిటీ ప్రపంచంలోని పెక్కు కమ్యూనిస్టు పార్టీలు ఏకగ్రీవంగా ఖండిస్తున్నవని తెలిపింది.

అన్ని దేశాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం

అమెరికా లక్ష్యమని జాన్సన్ ప్రకటన

ఒకేవా ఎయిర్‌పోర్టు స్థావరం (న్యూజిలాండ్), అక్టోబర్ 19 —

ప్రపంచంలోని అన్ని దేశాలు పూర్తిస్వాతంత్ర్యంతో జీవించాలన్నదే అమెరికా లక్ష్యమని ప్రెసిడెంట్ జాన్సన్ నేడిక్కడ తెలిపారు.

జాన్సన్ న్యూజిలాండ్ సందర్శనార్థై నేడిక్కడకు వచ్చారు.

జాన్సన్ హనోలులూ సందర్శన

హనోలులూ, అక్టోబర్ 19 — ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న హనోలులూ సందర్శించారు.

ఆయన అమెరికన్ పౌరులు నుద్దేశించి ప్రసంగిస్తూ మనిలాలో జరిగిన సమావేశం గణనీయమైన పురోగతిని సాధించగలదన్న ఆశాభావాన్ని పెట్టుకొనవారన్నారు.

వియత్నాంలో శాంతిసాధన మనిలాసభలో పాల్గొనే రాజ్యాల తీర్మానాలే మాత్రమే కాదు, శాంతిని నెలకొల్పగల హనోయి పాలకులు మనిలా సభకు హాజరుకావడం లేదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులు తమతో చర్చలకు వచ్చేలా కోసం తాము ఎదురుచూస్తున్నామన్నారు.

జాన్సన్‌పై చైనా ఆరోపణ

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 19— దూర ప్రాచ్యంలో అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ పర్యటన జరగవలసి ఉద్దేశం వియత్నాంలో అమెరికా దూరాక్రమణ పోరాటాన్ని విస్తృతం చేయడమేనని చైనా ఆరోపించింది.

నకలైన వార్తాసంస్థ ఈ ఆరోపణ చేసింది.

పంజాబు నాయకత్వం

పోటీకి పి. సి. సి. అధ్యక్షునికి అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—పంజాబు నాయకత్వానికి పోటీ చేయడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు జియాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్‌కు అనుమతి యివ్వాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిన్న నిర్ణయించింది.

అంతకుముందు ముసాఫిర్ కాబినెట్ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధపడి యివ్వాలని కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ వెలిబుచ్చారు.

నిన్న ఆయన ప్రధాని ఇందిరతోను, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తోను ఈ సమస్యపై చర్చించారు.

తర్వాత శ్రీ కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ ముసాఫిర్ కాబినెట్‌లో పదవులకు రాజీనామా చేయడం వల్ల అయన పోటీ చేయరాదని చెప్పవలసిన అవసరం లేదని అన్నారు.

26 వ తేదీన సమ్మెకు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 19— దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులలో మృతి చెందిన విద్యార్థులవల్ల సానుభూతిగా ఈ నెల 26 వ తేదీన సమ్మె చేయాలని ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల సంఘం నిన్నరాత్రి ఇక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

అనుబంధ కళాశాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ సమ్మెలో పాల్గొంటారు.

విద్యార్థులపై అమానుషంగా పోలీసులు లాఠీచార్జీ చేయడం, ముఖ్యంగా మొన్న జమ్మూలో విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులను విరసిస్తూ పలువురు పెక్కుమంది విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

విజయవాడ, అక్టోబర్ 19— కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక విషయంలో సిఫారసులు చేసే నిమిత్తం విజయవాడ నిటి కాంగ్రెసు సమావేశం అక్టోబర్ 24 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు నిటి కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

విద్యార్థులకు నిర్బంధ జాతీయ సేవాపథకం

అమలుజరపాలని ప్రధాని సూచన

సమస్యల పరిష్కారానికి యంత్రాంగం ఏర్పాటుచేయాలని వైస్‌ఛాన్సలర్స్ సభ సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

దేశ ఆర్థికాభ్యున్నతి కార్యక్రమంలో అంతర్భాగంగా విద్యార్థులకు "ఏదో ఒకవిధమైన నిర్బంధ జాతీయ సేవా పథకం" అమలుజరపడం వాంఛనీయమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచించారు.

విద్యా పదుపాయాలను అభివృద్ధిపరచాలని, విద్యార్థుల సాధకబాధకాలను తీర్చడానికి అవసరమైన సమర్థమైనయంత్రాంగం ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని ఇక్కడ సమావేశమయిన వైస్‌ఛాన్సలర్స్ సిఫారసు చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ వైస్ ఛాన్సలర్స్ సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల చెలరేగిన విద్యార్థుల అల్లర్లకు సంబంధించినంతవరకు పెక్కు సంఘటనలకు విద్యా సమస్యలతో ఎట్టి సంబంధం లేదని అన్నారు.

పోలీసుల జోక్యానికి ప్రధాని ప్రాతిపదికపై వ్యక్తపరచారు.

విశ్వవిద్యాలయాలకు ఇప్పుడువున్న దానికంటే హెచ్చుగా స్వతంత్ర ప్రతిపత్తి వుండాలని అమె అన్నారు.

అయితే హింసాయుత చర్యలు చెలరేగినప్పుడు పోలీసుల జోక్యం లేకుండా చేయడం కష్టం కాగలదని అమె అన్నారు.

విద్యార్థులను ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని అమె అన్నారు.

"అయితే దేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈవిధంగా మేము చేయలేకపోతున్నాము. ఇందుకు పనలు కొరత వున్నది" అని అమె అన్నారు.

వ్యవస్థాగత పరిష్కారమార్గం గురించి అమె ప్రస్తావించి, విద్యార్థుల సాధకబాధకాలను సార్వజనీనంత మేరకు తీర్చవలసిన అవసరం వున్నదని అమె అంగీకరించారు.

వైస్ ఛాన్సలర్స్ సిఫారసులు

విశ్వవిద్యాలయాల ప్రాంగణంలోకి పోలీసుల విద్యా సంస్థల అధికారుల అభ్యర్థన మేరకు మాత్రమే ప్రవేశించాలని ఇక్కడ సమావేశమయిన వైస్ ఛాన్సలర్స్ సిఫారసు చేశారు.

రాజకీయ పక్షాలకు వారు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల సాధనకు వినియోగించుకొనడానికి వ్యక్తి చెప్పాలని వారు పేర్కొన్నారు.

విద్యా సంస్థలు సక్రమంగా తమ కార్యక్రమాలను నెరవేర్చడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ శక్తివంచన లేకుండా కోర్చుకోవాలని వైస్ ఛాన్సలర్ విజ్ఞప్తిచేశారు.

విద్యా సంస్థలు సక్రమంగా నడిచేయడం, జాతీయ భద్రతకు అభివృద్ధి పథంమీదికి కీలకమైన అంశంగా వారు పేర్కొన్నారు.

విద్యార్థులను చేర్చుకొనడం, ఉపాధ్యాయుల నియామకం విషయంలో ఇతరుల జోక్యం వుండరాదని విశ్వవిద్యాలయాలకు పూర్తిగా స్వేచ్ఛ నివ్వాలని వారు కోరారు.

విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం వున్నదని వైస్ ఛాన్సలర్ ప్రధానితో జరిపిన చర్చల సందర్భంలో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి విషయం ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని చర్చించాలని వారు సూచించారు.

ఇదే సమావేశంలో పాల్గొన్న కేంద్ర విద్యామంత్రి ఒక సూచన చేస్తూ. విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ విద్యార్థుల సమస్యలకు అధిక ప్రాధాన్యం యివ్వాలని అన్నారు.

చర్చ ఎన్నికల దృష్ట్యా రాజకీయపార్టీలు విద్యార్థులను ఉపయోగించుకొనడానికి ప్రయత్నించవచ్చునని ప్రధాని అన్నారు.

రాజకీయ పార్టీలు అల్లర్లను రెచ్చగొట్టాయని తాను భావించడంలేదని, అయితే అట్టి పరిస్థితి ఏర్పడినప్పుడు దానిని వినియోగించుకొనడానికి ప్రయత్నించడం జరిగినదని ప్రధాని వివరించినట్లు తెలుస్తున్నది.

జనరల్ ఎన్నికల త్వరలో జరుగనున్న దృష్ట్యా పరిస్థితులను రాజకీయపక్షాలు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొంటున్నట్టుతాను భావిస్తున్నానని ప్రధాని అన్నారు.

అల్లర్లను రాజకీయ పక్షాలు ప్రారంభించినవని తాను చెప్పజాలనని అయితే అల్లర్లు ఎప్పుడు ప్రారంభమైనా దాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకొనే దోరణి కలదని అమె అన్నారు.

క్రమశిక్షణను కాపాడడానికి యూనివర్శిటీలకు సర్వసత్తాక ప్రతిపత్తి వుండాలని ప్రధాని చెప్పారు. పోలీసుల జోక్యాన్ని నివారించాలని అమె అన్నారు.

విద్యార్థుల సాధకబాధకాలను పరిశీలించడానికి కమిటీలు కొన్ని బృందాలుగా ఏర్పడాలని అమె సూచించారు. విద్యార్థుల సాధకబాధకాలపై జాతీయ గోష్ఠి ఏర్పాటు కంటె స్థానిక గోష్ఠులను ఏర్పాటు చేయడం సమంజసమని అమె అన్నారు.

విద్యార్థుల చిక్కులను పరిశీలించడానికి కళాశాలలో ఒక ఉపసంఘం నియమించడం అవసరమని అమె సూచించారు.

గత కొద్ది సంవత్సరాలలో విద్యార్థుల ఆందోళనకు పెరగడంవల్ల శ్రీమతి ఇందిరా గాంధి విచారం వెలిబుచ్చారు. ఈ అల్లర్లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోరాటంలో ఒక భాగమని అమె అన్నారు.

దేశం మొత్తంగా పెక్కు చిక్కులను ఎదుర్కొంటున్న తరుణంలో ఇండియాలో విద్యార్థుల సమస్యలు ప్రాధాన్యం వహించడం శోచనీయమని శ్రీమతి గాంధి చెప్పారు.

విద్యార్థులు జాతీయ సమస్యలను అవగాహన చేసుకొనాలని అమె పిక్కో చెప్పారు.

విద్యార్థులు దేశానికి సేవచేయడానికి వీలుగా ప్రత్యేక పథకాలను రూపొందించాలని అమె చెప్పారు.

శ్రీ బాగ్లా ప్రసంగం

ఈ సమావేశంలో విద్యామంత్రి శ్రీ ఎం. సి. బాగ్లాకూడా ప్రసంగించారు.

అన్ని యూనివర్శిటీలలోను కరస్పాండెన్స్ తరగతులను ఇప్పుడు ప్రారంభించగలమని శ్రీ బాగ్లా అన్నారు.

విద్యార్థుల సాధకబాధకాలను తొలగించడానికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అధిక ప్రాధాన్యం యివ్వాలని శ్రీ బాగ్లా సూచించారు. దీనికిగల మార్గాలు పరిశీలించవలసి తనకు తెలుపనని అయినా విద్యార్థుల సాధకబాధకాలను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అధిక ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

శ్రీమతి ఇందిరాగాంధి వైస్‌ఛాన్సలర్స్‌తో జరిపిన 90 నిమిషాల సమావేశంలో కొద్దివేపు మాత్రమే ప్రసంగించి, మిగతా కాలంలో వైస్‌ఛాన్సలర్స్ చర్చను విన్నారు.

యూనివర్శిటీల పాలన పద్ధతులు ప్రభుత్వం జోక్యం చేసుకొనరాదని పలువురు వైస్‌ఛాన్సలర్స్ సూచించారు.

విద్యార్థులకు నిర్బంధ సాంఘిక సేవ

విద్యార్థుల నిర్బంధంగా సాంఘికసేవ జరపడానికి వీలుగా ఏదో ఒక పథకాన్ని రూపొందించాలన్న ప్రధాని సూచనకు వైస్‌ఛాన్సలర్స్ అమోదించారు. పనివల్ల అనుభవం నేర్చుకొనే పథకాన్ని ప్రవేశపెట్టాలన్న సూచనవల్ల వైస్-ఛాన్సలర్స్ హర్షం వెలిబుచ్చారు.

విద్యార్థుల సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిశీలించాలని ప్రధాని ఇందిరా గాంధిని వైస్ ఛాన్సలర్స్ అర్థించారు.

ఢిల్లీలో లాచిద్యార్థులపట్టేమన అది ఇతర ప్రాంతాలకు విస్తరించడాన్ని వైస్ ఛాన్సలర్ ప్రధాని దృష్టికి తీసుకొనివచ్చారు. దానికి సంబంధించిన చర్చల సమావేశం జరగాలని వారు కోరారు.

విద్యార్థుల సమస్యల పరిశీలన

ప్రతి కళాశాలలోను డీన్‌లను నియమించాలని ప్రధాని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 — విద్యార్థుల సమస్యలను, వారి సాధక బాధకాలను తెలుసుకొనడానికి, క్రమశిక్షణా పరిరక్షణకు ప్రతి కళాశాలలోను డీన్‌ను నియమించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచించారు.

తరగతి చూడవచ్చిన వందమంది పాత్రికేయులు విద్యార్థులను ఉద్దేశించి అమె మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల స్థాయిలో విద్యార్థుల అలజడిని నివారించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలు సమస్యలను అవసరమని, పదవగాహనకు యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించగలదని, వారు ఓర్పుతో వ్యవహరించాలని ప్రధాని ఉద్బోధించారు.

ఆయుర్వేద వైద్యునకు సన్మానం

విజయవాడ, అక్టోబర్ 19—ఇక్కడి సూర్యారావుపేట కుర్గా పార్కులో 23వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు స్వామి చిదానంద సరస్వతి అధ్యక్షతన గుంటూరుకు చెందిన ఆయుర్వేద వైద్య ప్రముఖులు శ్రీ స్థానం సుబ్రహ్మణ్యశాస్త్రికి సన్మానం జరుగుతుంది.

దక్షిణ మండలం రవాణా పర్మిట్ పథకం

మహారాష్ట్ర సమ్మతి

బొంబాయి, అక్టోబర్ 18—దక్షిణ మండలం రవాణా పర్మిట్ల వసతికి మహారాష్ట్ర ప్రభుత్వం సమ్మతిని తెలిపినది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఈ విషయం మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రకటించారు.

ఈ మండలంలో మైసూరు, మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వున్నాయి. పర్మిట్ పథకాన్ని ఇంతవరకు మహారాష్ట్ర అమోదించలేదు.

అఖిలభారత స్థాయిలో పర్మిట్ పథకం అమలుకు దక్షిణ మండల పర్మిట్ పథకం ప్రథమ చర్య.

గుజరాత్, మధ్యప్రదేశ్ కూడా ప్రస్తుత పథకంలో చేరే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

లారీ యజమాని తన సొంత రాష్ట్రంలో పన్ను చెల్లించిన అనంతరం, నామమాత్రంగా ఉన్నను చెల్లించడంద్వారా దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలలోకూడా తన లారీని పరుగెత్తించవచ్చు.

"పెద్ద వ్యాపారులకు కాంగ్రెసు టిక్కెట్లు ఇవ్వరాదు"

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పలువురి సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడిక్కడ సమావేశమై రాబోవు జనరల్ ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను గురించి చర్చించింది.

పెద్ద వ్యాపారులు, వడ్డీ వ్యాపారం చేసిన వారుద్యోగులు పార్టీలో చేరుతున్నారని పేర్కొంటూ వారికి రాబోవు జనరల్ ఎన్నికలలో పార్టీ టిక్కెట్లు ఇవ్వరాదని పలువురు సభ్యులు సూచించారు.

కాంగ్రెసుపార్టీ ఎవరితోను ఒప్పందాలు చేసుకోవరాదని, తమ ఆశయాల సాధనకు ఎట్టి చిక్కులైనా ఎదుర్కొనడానికి సిద్ధం కావాలని కొంతమంది సభ్యులు సూచించారు.

ఈ సమావేశానికి 45 మంది సభ్యులు హాజరైనారు. కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఈ సమావేశంలో ప్రసంగించారు.

సోవలిజం, దరిద్రం, ఆహార సమస్యలు ప్రణాళిక, పరిపాలన మొదలైన అంశాలపై పార్టీ ఎన్నికల సాహిత్యాన్ని ప్రచురించగలదని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘువీర్‌సింగ్ చర్చను ప్రారంభిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను విస్తృతం చేయడానికి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కొనాలని అన్నారు.

కాంగ్రెసు పార్టీ దేశానికి సుస్థిరమైన, ప్రజాస్వామికమైన, ఉత్తమప్రభుత్వాన్ని ప్రసాదించాలని అయన ఉద్బోధించారు. అసెంబ్లీ, లోకసభ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య సమన్యాయం వుండాలని రిపబ్లికన్ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు సూచించారు.

అభ్యర్థుల ఎంపికలో వర్గతత్వాలను పరిగణనలోకి తీసుకొనరాదని శ్రీ ఎస్. వెంకట సుబ్బయ్య సూచించారు.

దళవంతులకు పార్టీ టిక్కెట్లు ఇస్తున్నారని శ్రీ గజ్‌రాజ్ సింగ్ ఫిర్యాదుచేశారు. ఇవిమంచి సంప్రదాయం కాదని అయన అన్నారు. పెట్టుబడి దారులు పెద్దఎత్తున కాంగ్రెసులో ప్రవేశించడానికి యత్నిస్తున్నారని అయన అన్నారు.

(యు. ఎన్. ఐ)

కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

శ్రీ అనగాని భగవంతరావు ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 18 — ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మాటికి 60 వంతుల సీట్లపై ఏకాభిప్రాయం సాధ్యపడగలదనే ఆశాభావాన్ని నేడు వ్యక్తపరచడం గురించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పరిశ్రమల సంస్థచైర్మన్ శ్రీ అనగాని భగవంతరావు వ్యాఖ్యానిస్తూ, ముఖ్యమంత్రి ఆశాభావంతో చిత్తశుద్ధిగల కాంగ్రెసు వాదులందరు ఏకీభవించగలరని అన్నారు.

ముఖ్యమంత్రి పైకి సామరస్యపూర్వక వాతావరణం నెలకొనడానికి దోహదకరమని అయన అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థుల జాబితా ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డానికి సమర్పించడం అవసరప్రాయంగా వుండగలదని, ఈ కృషికి అందరి తోడ్పాటు అవసరమని అయన అన్నారు.

"సమైక్య దేశం-సమైక్య నాయకత్వం" అనే నినాదాన్ని ప్రధాని ఎన్నికలకు ఎ. ఐ. సి. సి.లో ఇచ్చారని, అందుకు విన్నంగా వేదాంతి ప్రాయాలతో వ్యవహరించరాదని అయన వివరించారు.

ఒరిస్సాలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టే అవకాశాలు

—కాంగ్రెసు అధిష్ఠానవర్గం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

ఒరిస్సాలో ప్రస్తుతం తలఎత్తిన సంక్షోభానికి పరిష్కార మార్గంగా రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడానికిగల అవకాశాలను గురించి నేడిక్కడ చర్చించినట్టు తెలుస్తున్నది.

ఒరిస్సా మంత్రివర్గం సంక్షోభంపై కేంద్ర రవాణా మంత్రి శ్రీ ఎస్. వంటీరెడ్డి వివేచిక దృష్ట్యా పై సూచన గురించి పరిశీలించినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ పదాన త్రిపాఠి పదవిలో వుండడానికి అధిక సంఖ్యాక కాంగ్రెసు శాసనసభ్యులు ప్రాతికూల్యం వ్యక్తపరచారని, రాష్ట్ర నాయకత్వంలో మార్పు అవసరమని అభిప్రాయ పడుతున్నారని శ్రీ వంటీరెడ్డి తమ వివేచికలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

మంత్రిత్వశాఖల పునర్విభజన, కొన్ని అంశాలపై ప్రతిపక్ష నాయకులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ కొన్ని లేఖలను వారికి పంపడం ప్రధానంగా శ్రీ పదాన త్రిపాఠిపై ఆరోపణ వున్నట్టు శ్రీ వంటీరెడ్డి తెలిపారు.

ఈ అంశంపై ఒరిస్సా ముఖ్యమంత్రితో నేటి సాయంత్రం చర్చించవలసి వున్నది. అయితే అయన ప్రయాణం చేస్తున్న విమానం ఇంజన్ చెడిపోవడం వల్ల అయన రాలేదు.

మరొక ప్రత్యామ్నాయ మార్గం గురించి ఈ కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగా శ్రీ పదాన త్రిపాఠి వుంటూనే అయన తాను నిర్వహిస్తున్న మంత్రిత్వశాఖల బాధ్యతలనుంచి తప్పుకొని, దీర్ఘకాలికమైన సెలవుపై వెళ్ళాలనే సూచనకూడా పరిశీలనలో వున్నది.

అయితే ఈ సూచనకు ఒరిస్సా నాయకులు సమ్మతించడంలేదు.

నాయకత్వంలో మార్పు అవసరమని వారు భావిస్తున్నారు.

రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడమే ఉత్తమ మార్గంగా అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నది.

వంశధార పునర్వ్యవస్థీకరణ అనంతరం ముఖ్యమంత్రి శ్రీ రాజకిషన్ నాయకత్వం విషయమై బేధాభిప్రాయాలు రావడం దృష్ట్యా రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడం, ఈ విషయాన్ని తన సందర్శనలో ప్రస్తావించడం జరుగుతున్నది.

ఒరిస్సా వ్యవహారాలపై కేంద్ర నేరపరిశోధకశాఖ వివేచికదృష్ట్యా ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బిజూ పట్నాయక్, శ్రీ బిరేన్ మిత్రాలు ముఖ్యమంత్రులుగా వుండడానికి అర్హులు కావలంటువల్ల అధిష్ఠాన వర్గం రాష్ట్రపతి పాలనను ప్రవ

14 లక్షలు ఖర్చుకాగల ఉప్పేపల్లి పంపింగ్ స్కీమ్

డాక్టర్ కె. ఎల్. రావుచే ప్రారంభోత్సవం

విజయవాడ, అక్టోబరు 19—

ఉప్పేపల్లి గ్రామంలో 14 లక్షల రూపాయలు ఖర్చుకాగల పంపింగ్ స్కీమును కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ కె ఎల్. రావు నిన్న ప్రారంభోత్సవంచేశారు.

ఉప్పేపల్లి గ్రామం విజయవాడకు వలపై మైళ్ళ దూరంలో వున్నది. ఈ పంపింగ్ స్కీమ్ వల్ల సుమారు 60 వేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం లభించగలదు.

ఒక పంప్‌హౌస్, సెక్షన్‌పైప్. రెండుమైళ్ళ పొడవుగల కాల్వను ఈ పంపింగ్ స్కీమ్ క్రింద ఏర్పాటు చేయడం జరుగుతుంది. కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని ఉప్పేపల్లి, కావరబాద్, పొత్కమూరు. పంగిడిపాడు గ్రామాలలోని భూములకు ఈ పంపింగ్ స్కీమ్‌వల్ల నీటివసతి కలుగుతుంది. కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని ఉప్పేపల్లి, కావరబాద్, పొత్కమూరు. పంగిడిపాడు గ్రామాలలోని భూములకు ఈ పంపింగ్ స్కీమ్‌వల్ల నీటివసతి కలుగుతుంది.

పంపింగ్ స్కీమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేయబడిన సభలో డాక్టరు కె ఎల్. రావు ప్రసంగిస్తూ, కృష్ణా నది ఉప్పుమీద మంజూరుచేయబడినపంపింగ్ స్కీమ్ లన్నింటిలోకల్లా ఉప్పేపల్లి పంపింగ్ స్కీమ్ పాలా పెద్దదని, ఇప్పటివరకు నీటి సౌకర్యం లేక శుష్కించి పరిస్థితులలో అల్లాడుతున్న రైతులప్రజలకు నీరివ్వడానికి ఈపంపింగ్ స్కీమ్ ఎంతో ప్రయోజనకారి కాగలదని అన్నారు.

కాల్వ త్రవ్వకానికి అవసరమైన భూములను సమకూర్చి సహకరించి త్వరగా శ్రీఘ్రగతి అమలుకు సహకరించాలని రైతులకు డాక్టర్ కె ఎల్ రావు విజ్ఞప్తిచేశారు. ప్రస్తుత పరిస్థితులలో అధికోత్పత్తి సాధించవలసిన అవసరత ఎంతైనా వున్నదని, కాబట్టి ఆహార రంగంలో స్వయంసమృద్ధి సాధన జరుపగలిగే పథకాల అమలుకు అందరూ తోడ్పడాలని అన్నారు.

సభకు అధ్యక్షతవహించిన కృష్ణాజిల్లాకలెక్టర్ శ్రీ జయరావ్ ఏ. జాన్సన్ ప్రసంగిస్తూ, ఉప్పేపల్లి పంపింగ్ స్కీమ్‌వల్ల ఉప్పేపల్లి, దాదాపు పరిసర ప్రాంతాలలోని పొలాలకు ఇరిగేషన్ సౌకర్యం లభించగలదు అన్నారు. పంపింగ్ స్కీమ్ అమలుకు డాక్టర్ కె. ఎల్. రావు చేసిన కృషికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏ. డబ్ల్యు. డి. మాచరింపెండింగ్ ఇంజనీరు శ్రీ ఏ. వెంకటపతిరాజు, ఏ. డబ్ల్యు. డి, పైపర్ ఇన్‌స్పెక్టింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. రామచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు.

నందిగామ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి వేణుగోపాలకృష్ణప్రసాద్ తదితరులు స్వాగతం చెప్పారు.



మహబూబ్‌నగర్‌లో ఆర్ట్స్ కాలేజి భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

సెక్రటేరియట్ వద్ద కూరగాయల వ్యాపారంలో పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 19— సెక్రటేరియట్ లోపల ఏర్పాటుచేసిన కూరగాయల దుకాణానికి ఇప్పుడు పరోక్షంగా పోటీ కావడం తటస్థించినది.

సెక్రటేరియట్ నుంచి వెళ్ళేగేటువద్ద ఒక కూరగాయల వర్తకుడు దుకాణం పెట్టాడు.

కూరగాయల ధరలు దాదాపు ఒకటిగా వున్నాయి. రామమందిరకూరగాయల ధరలే మాత్రం కొద్దిగా తక్కువ వున్నది. సెక్రటేరియట్ దుకాణంలో కిలో 81 పైసలుకాగా సైగోటు దుకాణంలో 80 పైసలు.

బంగాళదుంపలను సైగోటు వర్తకుడు కిలో 80 పైసలకు, సెక్రటేరియట్ షాపులో 85 పైసలకు అమ్ముతున్నారు.

సైగోటు వ్యాపారి దుకాణానికి కూడా గిరాకీ వున్నది. సెక్రటేరియట్ ఉద్యోగులకు వరసగా పైన కూరగాయల అమ్మడానికి సెక్రటేరియట్‌లోపల కూరగాయల దుకాణం కొన్ని వారాల క్రితం ప్రారంభించారు. ఈదుకాణంలో మార్పుచేరు జరగుతున్నది.

సెక్రటేరియట్ లోపల అజాంజాహిమిల్స్ వారు స్టాల్ షాపును పెట్టారు. మరొక కోల్డ్ డ్రింక్ కౌంటర్ కూడా వున్నది. ఇక్కడ తమకుండాలాగ ఇతర హోటల్స్ కంటె చాలా చౌక.

పశ్చిమ పాకిస్తాన్‌లో జీవన ప్రమాణం

వికృతంగా వున్నట్లు గోవా పాత్రికేయుని అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అమృత్‌సర్, అక్టోబరు 19— గోవాకు వెంటనే ప్రజలు అక్కడికి ఇచ్చిన జీ. ఎ. కారే 1963 నుంచి పాకిస్తాన్‌లో బయలుదేరి పాదయాత్రద్వారా ఆసియా దేశాలలో పర్యటన జరుపుతున్నారు. ఆయన ఇటీవల ఇక్కడకు వచ్చి నప్పుడు స్థానిక పత్రికా ప్రతినిధులకు తన పర్యటనానుభవాలను వివరించారు.

ఇండోనేషియా, కంబోడియాలలో శ్రీ ఎక్కువగా ప్రజలు కేవలం 13 గంటలపాటు కష్టించి పనిచేస్తారని, ఎనిమిది గంటలు తమ జీవితంకోసం కాగా అయిదు గంటలు దేశంకోసంవారు పాటుపడతారని ఆయనవివరించారు. ప్రపంచంలో అర్థికంగా బాగా వెనుకబడిన దేశాలు ఇండోనేషియా, కంబోడియాలని ఆయన అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో జీవనప్రమాణం అత్యధికక్షీణతకలదని శ్రీ కారే తెలియజేశారు.

పాకిస్తాన్‌లో ప్రజల జీవితమిల్స్ వారు స్టాల్ షాపును పెట్టారు. మరొక కోల్డ్ డ్రింక్ కౌంటర్ కూడా వున్నది. ఇక్కడ తమకుండాలాగ ఇతర హోటల్స్ కంటె చాలా చౌక.

పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రాథమికోపాధ్యాయుని సస్పెన్షన్

పాలపొడి దుర్వినియోగం చేస్తున్న కారణంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19— పశ్చిమగోదావరి జిల్లా పశ్చిమపూర్ గ్రామంలో ఒక ఉపాధ్యాయుని ఇటీవలి రెండు వందల పాకెట్ల పాలపొడిని స్వాధీనంచేసుకున్న పరంగా ఒకటి మొన్న ఇక్కడికి తెలియవచ్చింది. ఆ పాలపొడి స్కూలు విద్యార్థుల ఉపయోగార్థం పంపబడినదని తెలుస్తున్నది.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ కె. తిమ్మన్న కొంతమంది అధికారులతో కలసి పశ్చిమపూరు ఎలిమెంటరీ స్కూలుకు వెళ్ళి, అకస్మాత్తుగా తనిఖీ చేయగా పాలపొడి దుర్వినియోగం చేయబడుతున్నట్టు కనుగొనబడింది.

గత మూడు నెలలుగా స్కూలులో విద్యార్థులకు పాలు సరఫరా చేయబడడం లేదన్న విషయం కూడా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుకు అవగతమయింది.

పాలపొడిని దుర్వినియోగం చేస్తున్న ఆరోపణపై ఆ ఉపాధ్యాయుని సస్పెండ్ చేశారు.

కళహస్తీశ్వరునకు అభిషేకం

నవంబరులో జరుపనున్నారు

కాళహస్తి, అక్టోబరు 19— శ్రీకాళహస్తీశ్వర దేవాలయంలో అంతరాలయ మహోత్సవం వచ్చే నవంబరులో జరిపించడానికి పాలకుడు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనరు ఆదేశాలు పంపించారు.

ఈ కృతకార్యక్రమాలకు ఒక కమిటీని ఈ క్రింది వారితో ప్రభుత్వం నియమించినది: అధ్యక్షులు: శ్రీ ఏ. ఆర్. మాధవరావు. మునిసిపల్ చైర్మన్, కార్యదర్శి: శ్రీ డి. ఆర్. అందుకూరి చెట్టియార్. దేవకోటి, కోశాధికారి: శ్రీ ఏ. నాగిరెడ్డి. అయ్యగారి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, మరి పలువురు సభ్యులు.

ఈ దేవాలయంలో కడపటి అభిషేకం 1912 లో జరిగింది. నాగరక పెట్టియార్లనే తొమ్మిది లక్షల యాభైవేల రూపాయల వ్యయంతో జరిగినది. ప్రస్తుతం జరుపనున్న కుంభాభిషేకానికి రు. 50 వేల ఖర్చుకాగలదని తెలుస్తున్నది.

కందిగ్రామంలో స్కూలు హెడ్‌మాస్టరుపై దుండగుల దౌర్జన్యం

హైదరాబాద్, అక్టోబర్ 19— వెంగళరెడ్డి సమీపంలో వున్న కందిలో జిల్లాపరిషత్ హైస్కూలుకు చెందిన హెడ్ మాస్టరు శ్రీ మాణిక్యాలరావు, టీచరు శ్రీ ఎస్. వి. మన్నారావులపై ఈ నెల 12 వ తేదీన మోటారు, పిరయ్య మరి ముగురు వ్యక్తులు దౌర్జన్యం జరిపినట్టు ఇక్కడకు అందిన అధికార వార్తద్వారా తెలియవచ్చింది.

పరిసర ప్రాంతంలోవున్న బీస్టాల్‌మంచి హెడ్‌మాస్టర్, టీచర్లు సరిగ్గా పోతు రెడ్డిపల్లి క్రాస్ రోడ్స్ కంటి గ్రామం మధ్య అయిదారు, కర్రలు పట్టి ఆ అయిదుగురు వ్యక్తులు దాడిచేశారని తెలుస్తున్నది. కందిగ్రామం వెంగళరెడ్డి రక్షణంగా మూడున్నర మైళ్ళ దూరంలో వున్నది. ఆ అయిదుగురు వ్యక్తులు హెడ్‌మాస్టరు, టీచరుపై దౌర్జన్యం జరిపి వారిమంచి రు. 70 లు తీసుకున్నట్టు తెలుస్తున్నది.

ఈ లోగా విద్యార్థులు, కొంతమంది టీచర్లు ఆ ప్రదేశానికి రావడంతో దుండగులు పలాయనం చిత్తగించారు. అయితే వారిలో ఇద్దరిని మాత్రం విద్యార్థులు పట్టుకున్నారు.

దౌర్జన్యానికి గురయిన హెడ్‌మాస్టర్, టీచరు పట్ల సానుభూతిగా కంది గ్రామంలోని విద్యార్థులు 14 వ తేదీన ఊరేగింపు జరిపారు.

తిరుపతి యాత్రికులపై రైల్వే అధికారులు వసూలుచేసే పన్ను

రాష్ట్ర ప్రభుత్వంచే వివిధ పంచాయతీలకు మంజూరు

తిరుపతి, అక్టోబర్ 19— రైళ్ళలో తిరుపతి ప్రయాణంచేసే యాత్రికుల వద్దనుంచి రైల్వే అధికారులు వసూలు చేసే యాత్రికుల పన్నును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రకారంగా మంజూరు చేస్తుంది.

తిరుపతి పురపాలక సంఘానికి నూటికి 60 వంతులు చెందుతుంది మిగతాది చంద్రగిరి మండలానికి పది వంతులు. పుత్తూరు మండలానికి రెండు వంతులు, రేణిగుంట పంచాయతీకి 17 వంతులు, తిరుచానూరు పంచాయతీకి పది వంతులు, తిరుమలై పంచాయతీకి ఒక వంతు చెందుతుంది.

రైల్వే అధికారులు వసూలుచేసిన యాత్రికుల పన్నుల ఆదాయం మొత్తాన్ని కొన్ని సంవత్సరాలు క్రితం తిరుపతి పంచాయతీకి ఇస్తూవుండేవారు. తర్వాత నూటికి 75 వంతులు మాత్రమే తిరుపతి పురపాలక సంఘానికి ఇచ్చి మిగతా మొత్తాన్ని ఇతర పంచాయతీలకు ఇచ్చేవారు. ప్రస్తుతం అనేక సంఘాలు, రాష్ట్రమంత్రులు తిరుపతి పురపాలక సంఘానికి నూటికి 60 వంతులు మాత్రమే ఇస్తారు.

ప్రస్తుతం యాత్రికుల హెచ్చు మొత్తంలో వస్తులలోను, ప్రత్యేక బస్సులు వస్తున్నందున కష్టపడే అటవీ శాఖ వద్దనుంచి కూడా యాత్రికుల పన్నును వసూలు చేసి కలుపుతుంది యాత్రికుల తిరుపతి పురపాలక సంఘం హెచ్చు పారితోషికాలను కలిగి వస్తుంది.

బాలానంద సంఘం అధ్యర్యాన దసరా నాటికల పోటీలు

22, 23 తేదీలలో రవీంద్ర భారతిలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 19 — ఆంధ్ర బాలానంద సంఘంవారి దసరా నాటికల పోటీ ప్రదర్శనలు శనివారం, ఆదివారం రవీంద్ర భారతిలో జరుగుతాయి. వర్మశిక్షా స్థానం వరసింహారావు ఈ పోటీలను ప్రారంభిస్తారు.

ఈ సంవత్సరం ఈ పోటీలలో పాల్గొనదానికి 19 నాటికలు వచ్చాయి. ప్రథమ ఎన్నికలో ఎనిమిది నాటికలు పోగా, మిగిలిన 11 నాటికలను రెండు రోజులపాటు అయా సమయాలలో ప్రదర్శిస్తారు.

ఇందులో "బంగారుమంగు", "వగటి కేసాలు", "స్వర్గానికి", "భారతీయుడు", "ఆబ్బు కురిసింది", "ఎవరెవరు పోయారు", "నిద్రదేవత" వంటి నాటికలుగాను "మోసాలి కుమారుడు", "రాధాస్వప్న", "నేటి బాలుడు", "పూర్వస్మృతి" గాని నృత్య నాటికలుగాను ప్రదర్శించబడతాయి.

ఈ నాటికలలో నెగ్గినవారికి బహుమతులు వరసంగా 15 వ తేదీన రవీంద్ర భారతిలో జరిగే ఆంధ్ర బాలానంద సంఘం దశమ వార్షికోత్సవాలలో ఇవ్వబడతాయి.

శ్రీ ఊటుకూరి రంగారావు స్మారకసంచిక ప్రచురణకు

ఖమ్మంజిల్లా రచయితల నిర్ణయ

ఖమ్మం, అక్టోబరు 19— కవి, పత్రికా రచయిత, కీర్తిశేషులు శ్రీ ఊటుకూరి రంగారావు స్మారక సంచికను ప్రచురించడానికి ఖమ్మంజిల్లా రచయితల సంఘం వారు మొన్న సమావేశమై తీర్మానించారు. ఈ సంచిక ప్రచురణకు తగు ఏర్పాట్లు చేయడానికి ఈ కింది వారికి కమిటీని ఏర్పాటుచేశారు:

అధ్యక్షులు: శ్రీ హీరాలాల్ మోరియా. కార్యదర్శి: శ్రీ కొలిపాక మధుసూదనరావు పట్నాయక్; శ్రీయుతులు రావెళ్ళ వెంకట రామారావు, వేమూరి రాధాకృష్ణమూర్తి, కవి రామమూర్తి, కె. నాగేశ్వరిరావు, కె.జి. అయితరాజు రామారావు, గోగినేని సత్యనారాయణరావు.

బాపట్ల పంచాయతీ సమితి స్థాయీ సంఘ సభ్యుల ఎన్నిక

బాపట్ల, అక్టోబరు 19— బాపట్ల పంచాయతీ సమితి సభ్యులు ఇటీవల సమావేశమయారు. ఈ సమావేశానికి సమితి ప్రెసిడెంటు అధ్యక్షత వహించారు. పొగాకు, కూరగాయలకై బాపట్ల ప్రాంతానికి ప్రత్యేక ఎరువుల కోటాను కేటాయించవలసిందిగా జిల్లా కలెక్టరును కోరుతూ ఈ సమావేశం తీర్మానించారు.

మూడవ స్థాయీ సంఘం సభ్యులుగా శ్రీమతి పై రామతేజమ్మ ఎన్నికయ్యారు.

నాల్గవ స్థాయీ సంఘం సభ్యులుగా శ్రీమతి తిరివీధి నాగరత్నమ్మ కోట్ల తేజశ్రీ ఎన్నికయారు.

ఉపసభ్యులు శ్రీ ఎన్. వెంకటస్వామి ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ భాస్కరభొట్ల కృష్ణారావు మృతికి ఖమ్మంలో సంతాపం

ఖమ్మం, అక్టోబరు 19— సుప్రసిద్ధ రచయిత కీ. శే. భాస్కరభొట్ల కృష్ణారావు వర్ధంతి జిల్లా లైబ్రరీ ఆవరణలో కార్యదర్శి శ్రీ కొలిమర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక గ్రంథాలయం తరపున మొన్న సంతాప సభను ఏర్పాటు చేశారు. సభకు జిల్లా రచయితల సంఘం ప్రెసిడెంటు శ్రీ కొలిపాక మధుసూదనరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సర్వదేవభొట్ల సత్యనారాయణ, గోపాలరావు, శ్రీ కృష్ణారావు స్మృతి సభ సంతాపాన్ని వెలిబుచ్చి అయన స్వస్థలం రెంటచింతల పాటు మౌనం వహించారు.

తెనాలిలో వ్యాయామ సాము ప్రదర్శనలు

తెనాలి, అక్టోబరు 19 — శ్రీ వీరభద్రేశ్వర హనుమర్జునరావు వ్యాయామ సాము సంఘం వారు శ్రీ నాసి మల్లికార్జునరావు అధ్యక్షతన మొన్న సమీపమున చిత్రవిచిత్రమైనకీలకలలో వ్యాయామ సాము ప్రదర్శనలు గావించారు. ప్రదర్శనను శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి ప్రారంభించారు. శ్రీ లొల్లా శ్రీరామమూర్తి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన వద్దేలను వివరించారు.

వరలో శ్రీయుతులు ఏ. వి. కృష్ణమాచార్య, ఊటుకూరి సూర్యనారాయణ శ్రేష్ఠి, అమ్మిశెట్టి వీరయ్య, జాగాలమూడి సుబ్బయ్య, కర్ణ ఏకొరామయ్య, వల్లూరి గోపాలకృష్ణమూర్తి తమ సమయం అయిదూరు పరిస్తూ ఉపన్యసించారు. శ్రీ బలిత్కా సమితివారు శ్రీ జ్యోతిచిన్ని ఈ సంఘంవారికి రాళ్ళ బిగ్గారు. శ్రీ తుర్లపాటి బ్రహ్మానందం కలకత్తా విద్యార్థి. శ్రీ గుత్తి వెంకటేశ్వరరావు వస్తాద్ కీర్తిశేషులు వజ్ర ముష్కర్ల పెద్దిరి గురించి విద్యార్థులకు వివరించారు. శ్రీ నాసి రామమూర్తి వందన సమర్పణ చేశారు.

జనగామలో జ్యోతిర్మయి లలిత కళాసమితి పారితోషికం

జనగాం, అక్టోబరు 19— మొన్న, అక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జ్యోతిర్మయి లలితకళాసమితి ప్రారంభోత్సవం. లోకల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. వెంకటాచారి అధ్యక్షత ఎస్. ఎస్. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎస్. ఎస్. శాస్త్రి, శ్రీ జి. రామస్వామి సంస్థకు ప్రజల తోడ్పాటును కోరారు.

శ్రీయుతులు జి. ఆర్. ఎస్. హరిశ్చంద్రుడు, డి. ఎల్. ఎస్. రాజు, వి. సత్యనారాయణ, పరహరిస్వామి లలితకళాసమితి ఎస్. ఎస్. వెంకట్రావుగారి పాటలు పాడగా విద్యార్థులు ప్రదర్శించారు. సమితి సభ్యులు హాస్యనాటికను ప్రదర్శించారు. ఉపకార్యదర్శి శ్రీ కె. ఎం. ఎస్ కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసినది.

తిరుపతి, అక్టోబరు 19— ఎస్.పి.టి.సి. కమిటీ నాయకులు డాక్టరు టి. వి. ఎస్. బలరామారావు మొన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ కమిటీ పైప్రభుత్వాలు అనుసంధాన అధికారిని వారి కనుగుణంగా అమలుపరచాలని కోరారు. ఈ కమిటీ పైప్రభుత్వాలకు సలహాలు ఇస్తుంది. ప్రభుత్వం ఈ కమిటీ సిఫారసులను అమలుపరచాలి. ఈ కమిటీ ఇచ్చిన సలహాలు పాటు మౌనం వహించడం సరికాదు.

"శక్తికంచన లేకుండా పోలీసులు జాతికి సేవ చేయాలి"

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శ్రీనివాసన్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, అక్టోబరు 19— నేరాలను రూపుమాపాలంటే పోలీసుల శక్తి సామర్థ్యాలు మాత్రమే చాలవని అందుకు ప్రజల సహకారం కూడా అవసరమని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. శ్రీనివాసన్ పేర్కొన్నారు.

ఇక్కడకు 81 మైళ్ళ దూరంగల కావలి పోలీసు కొత్త స్టేషనుకు శ్రీ వి. శ్రీనివాసన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు నెల్లూరు కలెక్టర్ శ్రీ ఎన్. కె. మూర్తిరావు అధ్యక్షత వహించారు. జాతికి శక్తి సంపదలు లేకుండా పేద దేశమవడంవల్లనే శ్రీ శ్రీనివాసన్ పోలీసులకు పలుపని ఇచ్చారు. నేరాలు జరిగిన వస్తువులకో యథార్థాన్ని విడిచిపెట్టడంలో పోలీసు అధికారులకు సహకరించడంలో ప్రజలు ఉదాసీనత చూపుతున్నారు. ప్రజల సహకారం లేకపోతే పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా జరుగదని ఆయన అన్నారు.

వృత్తిపట్టు ప్రొఫెసర్లు, సంగీత విద్యాంసులు కలిసి ఈ విషయంలో తమకు సహకరించడం అవసరమని, వ్యవసాయదారులు ఈ విషయంలో తగు ప్రోత్సాహమివ్వవలెనని శ్రీ సాంబమూర్తి పూరించారు.

"సంగీతం అయుష్యును కూడా పెంచుతుంది. కాళిగారు 79 ఏండ్లు జీవించారు. పురందరదాసు 80 ఏళ్లు జీవించారు" అని 87 ఏళ్ళ వయస్సుగల ప్రొఫెసరు సాంబమూర్తి అన్నారు. సంగీత శాస్త్రాభ్యాసానికి తక్కువ ఖర్చు అవసరమని ఆయన వక్కాణించారు.

కళ్ళవిద్యాలయం ప్రధానాచార్యులు డాక్టరు ప్రభుశంకర్ వందన సమర్పణం కావించారు.

హిందూపురంలో శ్రీ లక్ష్మీ నృసింహ సద్గురు ఆరాధన

హిందూపురం, అక్టోబరు 19— ఇటీవల ఇక్కడి కన్యకాపరమేశ్వరి ఆలయంలో "సద్గురు" పరహరిస్వామి వారి కొమారులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తక్కువ పూజలు జరిపించారు. వారిని ఊరేగించారు. పాదుగా ప్రదక్షిణ జరిగినది. శ్రీ పైడి నారాయణ, వీరి పత్నులు శ్రీమతి నాగేమ్మ పాదుకా పూజలు జరిపారు. పంక్తిభోజనం జరిగినది.

సాయంత్రం శ్రీ వేదాంతం లక్ష్మీపతి అధ్యక్షతన హరికథ జరిగినది. శ్రీ పిసి రామయ్య ప్రార్థన చేశారు. శ్రీ కల్లూరు అప్పలరాజు వర్మాణ పఠనం చేశారు. శ్రీ మాడ. వెంకటప్పయ్యశెట్టి బాగవత పద్యాలు పఠించారు. శ్రీ ఎం. ఎస్. సుబ్బయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు కలిమి వెంకటరమణయ్య, ఎస్. ఆర్. రంగనాథ్, ఎం. కృష్ణమూర్తి, కె. వి. శ్రీరాములు, కె. ఎస్. కె. ఆంజనేయ, రామసాగరం నారాయణస్వామి, పి. నారాయణమూర్తి, పి. గంగన్న, ఎ. ఎస్. రాజు, కె. ఎస్. కె. నరసింహయ్య, రాచర్ల తిప్పయ్యగారు, గజాపురపక్క, అడివిపల్లి, కల్లూరు అహోబిలరావు, అనంతపురం రాజన్న, పి. రామ. ఆ. స్వామి పి. హరి రావు పాల్గొనగించారు.

విజయనగరంలో శ్రీ పట్నాల లింగమూర్తి మృతికి సంతాపం

విజయనగరం, అక్టోబరు 19— లండన్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి సాధన సమితి విజయనగరం శాఖ స్థానిక వర్తక సమితి అధ్యక్షులు శ్రీ పట్నాల లింగమూర్తి మృతికి ఇటీవల పట్టణ వర్తకుల సమావేశంలో సంతాప సభ జరిపినట్టు శ్రీ కనకలింగం, శ్రీ కోటేశ్వరరావు, శ్రీ సత్యనారాయణ, శ్రీ కోటేశ్వరరావు, శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ పట్టాభి, శ్రీ బాబా గంగాధరం, శ్రీ పట్టాభిరామారావు, గాంధీ రాగవాచార్, అమ్మపోలు లక్ష్మణరావు, శ్రీ పి. శ్రీ అప్పల అప్పారావు పలికారు. సున్నపు వీరభద్రుడు, పొన్నాడ అప్పలాచారి అండి బారి పీఠాధిపతి విద్యాంతి, ఎం. వి. ఎస్. ఆచారి, జాన దేవకీనందనరావు, అంబ్రోజు గోపాలం, నాగమల్ల సైదిరాజు, శ్రీ లింగమూర్తి గుణగణాలను వివరించారు.

పట్టణ వర్తకుల సమావేశం ఎదుట కార్యదర్శి శ్రీ అమ్మపోలు విశ్వనాథం సంతాప తీర్మానాలను చదివారు. వర్తకులు అయితు పిలిపాలు మౌనం వహించారు.

మద్రాసులోని సంగీత కళాశాలలో శ్రీ ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటుచేయడానికి 71 లక్షల వ్యయంతో నిర్మించిన మహాభవనానికి అక్టోబరు 20 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభోత్సవం చేస్తారు.

నెల్లూరు జిల్లా గ్రామసేవకుల సంఘం

కొత్త కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, అక్టోబరు 19— నెల్లూరుజిల్లా గ్రామసేవకుల, సేవకుల సంఘం వార్షిక సమావేశం జిల్లా సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. నారాయణస్వామి అధ్యక్షతన ఇటీవల జరిగినది. జిల్లా యూనిట్ పనితీరు పట్టికతో ఆయన వర్ణించారు.

సూపర్ సంఘాలకు శ్రీ కె. నారాయణస్వామి అధ్యక్షులు. శ్రీమతి ఎం. రత్నమ్మ ఉపాధ్యక్షులు. శ్రీ సిహెచ్. జయదేవదాస కార్యదర్శి. శ్రీ ఎ. అచ్యుతరాయుడు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సభ్యులు: శ్రీమతులు మాణిక్యమ్మ, జగన్మోహిని, శ్రీయుతులు ఎన్. వెంకటేశ్వర్లు, ఆర్. రసూల్ సింగ్, ఎం. సుబ్బారావు, వీరబ్రహ్మం, కె. యల్లయ్య.

కాళహస్తి

కాళహస్తి, అక్టోబరు 19— చిత్తూరు జిల్లా గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామసేవకుల సంఘం సభ్యులు శ్రీ ఎ. కృష్ణమనాయుడు అధ్యక్షతన కాళ్ళూరుపేట కిమిటీ కార్యాలయంలో సమావేశం జరిపారు. సమావేశంలో జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ కె. కృష్ణమూర్తి, కార్యదర్శి నెలలో అక్కడ జిల్లా స్థాయిసంఘం కార్యక్రమము జరుపు ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలు ఇంతకూడ ఈ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించాలని శ్రీ ఎ. సి. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

హౌస్ సర్జన్‌లకు స్టయిపెండు

కేంద్రం స్థాయిలో ఇవ్వవలెనని విశాఖ సభ విజ్ఞప్తి

విశాఖపట్టణం, అక్టోబరు 18— ఆంధ్రరాష్ట్ర మెడికల్ కాలేజీలలో పనిచేస్తున్న హౌస్‌సర్జన్లకు కింగ్‌జార్జి ఆసుపత్రిలోనున్న హౌస్‌సర్జన్లకు సంఘం అధ్యర్యాన మొన్న సమావేశమయారు. డాక్టరు ఎ.యు. కాశీశ్వరరావు అధ్యక్షత వహించారు. సంయుక్త కార్యదర్శి డాక్టరు పి. పార్వతీదేవి ప్రతినిధులకు కొత్తగా స్వాగతం పలికారు. కార్యదర్శి డాక్టరు ఎన్.వి. అప్పారావు నివేదికను చదివారు.

హౌస్ సర్జన్లకు ప్రస్తుతం ఇస్తున్న నష్టపరిహారాన్ని పెంచి "స్టయిపెండు"గా మార్చవలెనని, వీరికి ఉచిత వసతులు లేవని, కేంద్ర ప్రభుత్వ మెడికల్ సంస్థలలో స్టయిపెండు నెలకు రు 250 లు ఇస్తున్నారని, అ విధంగానే రాష్ట్రాలలో కూడా మంజూరు చేయవలెనని ప్రతిపాదించారు.

సమావేశం రెండు రోజులపాటు జరిగినది.

వరంగల్లుజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి లిమిటెడ్, వరంగల్లు

రిజిస్టర్డు నెం: 412, టి. కె.

టెండరు నోటీసు

మద్రాసు, కాకినాడ, విశాఖపట్నం, మచిలీపట్నం మరియు బొంబాయి, మొదలగు సముద్రరేవుల మండి వరంగల్లు జిల్లాలోని మహబూబాబాద్, వెంకటాపురం, మహదేవపూర్, జనగాం, మరియు వరంగల్లులలో నున్న మూడు రైలు హెడ్ గోదాములకు రసాయనిక రుసుము చెల్లించి చేయుటకు పేరొందిన టాన్సపోర్టు ఏజన్సీలనుండి ప్రెసిడెంటు, వరంగల్లు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి లిమిటెడ్, వరంగల్లు వారికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పై రుసుము కిలోమీటరుకు, ఎన్నుకు రీటుండవలెను, సొసైటివారి సమక్షంలో తెరవబడిన మూడు దినములలోగా రేవుల నుండి స్థానాలకు తీసుకొనుటకు ట్రాన్సపోర్టు ఏజన్సీలు కాయలు. రేవులవారి స్థానాలకు తీసుకొనవలసినవారు మూడు రోజులలోగా వరంగల్లు జిల్లాలోని మా గోదాములకు చేరగట్టుగా, స్థానాలకు పైచేసి తరలించవలెను.

రేవులో స్థానికులకు ఆ పనిని ఇవ్వడం మరియు రేవులవారి స్థానాల క్లియరెన్స్‌లో అవసరమున్న రికార్డు ట్రాన్సపోర్టు ఏజన్సీలు కాయలు. రేవులవారి స్థానాలకు తీసుకొనవలసినవారు మూడు రోజులలోగా వరంగల్లు జిల్లాలోని మా గోదాములకు చేరగట్టుగా, స్థానాలకు పైచేసి తరలించవలెను.

రేవులో స్థానికులకు ఆ పనిని ఇవ్వడం మరియు రేవులవారి స్థానాల క్లియరెన్స్‌లో అవసరమున్న రికార్డు ట్రాన్సపోర్టు ఏజన్సీలు కాయలు. రేవులవారి స్థానాలకు తీసుకొనవలసినవారు మూడు రోజులలోగా వరంగల్లు జిల్లాలోని మా గోదాములకు చేరగట్టుగా, స్థానాలకు పైచేసి తరలించవలెను.

పై రుసుము కిలోమీటరుకు, ఎన్నుకు రీటుండవలెను, సొసైటివారి సమక్షంలో తెరవబడిన మూడు దినములలోగా రేవుల నుండి స్థానాలకు తీసుకొనుటకు ట్రాన్సపోర్టు ఏజన్సీలు కాయలు. రేవులవారి స్థానాలకు తీసుకొనవలసినవారు మూడు రోజులలోగా వరంగల్లు జిల్లాలోని మా గోదాములకు చేరగట్టుగా, స్థానాలకు పైచేసి తరలించవలెను.

పై రుసుము కిలోమీటరుకు, ఎన్నుకు రీటుండవలెను, సొసైటివారి సమక్షంలో తెరవబడిన మూడు దినములలోగా రేవుల నుండి స్థానాలకు తీసుకొనుటకు ట్రాన్సపోర్టు ఏజ

పదవినుంచి ఐదుగురు సర్పంచ్‌ల తొలగింపు

నిధుల దుర్వినియోగం చేసినందుకు ప్రభుత్వం చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 19.—అయిదుగురు సర్పంచ్‌లను వారి పదవుల నుంచి ప్రభుత్వం తొలగించింది. సర్పంచ్‌లు తమ నిధులను సక్రమంగా నిర్వర్తించడంలేదన్న ఆరోపణలను విచారించిన మీద ప్రభుత్వం ఈ చర్యకైకొన్నది.

వరసనుంచి తొలగించబడినవర్పంచ్‌లు: పెద్దపూరు (మహబూబ్‌నగర్ జిల్లా). వీరు మాతల (వరంగల్లుజిల్లా). సీతాగుండీ (అదిలాబాదుజిల్లా) గిర్దంవారి యాదవల్లి (నల్లగొండజిల్లా). పుట్టపర్తి(అనంతపురంజిల్లా).

నిధులను దుర్వినియోగం చేశారని ఈ సర్పంచ్‌లపై ఫిర్యాదు చేయబడింది.

ధరవరలు

విజయవాడ, అక్టోబర్ 19—

కొన్నిరకాయలు (1000)

[illegible]	310.00
[illegible]	375.00
[illegible]	230.00
[illegible]	370.00
అమలాపురం పాతవి	350.00
కొత్తవి	275.00

బులియన్ మార్కెట్

నెంది 1 కిలోగ్రాము	346.00
.. 19 గ్రాములు	3.55

నిత్యం ధరలు

పంచదార (కిలో) 100 కిగ్రా	76.02
అత్యధిక	83.45

ధాన్యం ధరలు

అత్యధిక 75 కిగ్రా	29.25
పంచదార (కిలో)	35.25

అపరాలు

[illegible] 100 కిగ్రా	76.00
[illegible]	133.00
[illegible]	106.00
[illegible]	150.00
[illegible]	130.43
వేరుశనగపప్పు (పాతది)	200.00
వేరుశనగకాయ (కొత్తది)	410.50

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 19—

శ్రీ కె.యస్.వెంకటరామ్ అండ్ కో వారి వద్ద నేటి దరవరలు ఈవిధంగా వున్నాయి. (ఫోన్ నెం.43989).

(దరలు 100 కె. జి. లకు)

మసూరి	118.00	123.00
కందులు	80.00	83.00
ఎర్రకందులు	75.00	82.00
పెసలు	105.00	113.00
మినుములు	125.00	130.00
శనగలు	153.00	160.00
నల్లఉలవలు	75.00	80.00
తెల్లఉలవలు	55.00	80.00
బెల్లం	55.00	80.00
శైదులు	61.00	63.00
మిర్చి	350.00	700.00
చింతపండు	135.00	170.00
ఉల్లిగడ్డలు	36.00	50.00
తమలపాకులు	125.00	123.00
నువ్వులు (తెల్లవి)	190.00	230.00
వ్రత్తిగింజలు	71.00	83.00
పెద్ద కందిపప్పు	118.00	120.00
చిన్న కందిపప్పు	105.00	110.00
వేరుశనగపప్పు	115.00	123.00
రవియాలు	160.00	250.00
ఇలాతికాయ (కొత్తది)	85.00	123.00
ఇలాతి వక్కలు (పెద్దవి)	245.00	250.00
ఇలాతివక్కలు (చిన్నవి)	135.00	170.00
అనుదాలు	133.00	141.00
ఒకపప్పు	165.00	170.00
గోడుమలు	135.00	150.00
ఎర్ర గోడుమలు	100.00	135.00
పెసరపప్పు	145.00	148.00
వక్కలు మానె	48.50	—

ఎన్నికలలో ప్రతిపక్షాలకు వాల్

జయప్రదంగా ఎదుర్కొనగలమని కాంగ్రెసు ఎం.పి.ల ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 19 — పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ పక్షాల ఇష్టాగోష్ఠి సమావేశం నిన్న జరిగింది.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలను గురించి, అవకాశాలను మరింతగా మెరుగుపరచడానికి గైకొనవలసిన కర్తవ్యాలను గురించి ఈ సమావేశం చర్చించింది.

రెండున్నర గంటలసేపు జరిగిన ఈ సమావేశంలో 25 మంది సభ్యులు మాట్లాడారు

సమావేశంలో ప్రసంగించిన వక్తలు ఎన్నికలలో ప్రతిపక్షాల సవాలును ఎదుర్కొనగలమన్న ఆత్మ విశ్వాసాన్ని, కృత నిశ్చయాన్ని వ్యక్తం చేశారని శ్రీ రఘునాథ సింగ్ చెప్పారు.

శ్రీ రఘునాథ సింగ్ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేకుండా ఎన్నికలలో పోటీకి నిలబడే పార్టీలను తీవ్రంగా ప్రతిపక్షం అన్నారు.

శ్రీ సాదిక్ అలీ ప్రసంగిస్తూ సభ్యులు ప్రజలవద్ద విశ్వాసముంచి దేశ పరిస్థితులను వారికి వివరించి చేయాలన్నారు.

కాంగ్రెసుపార్టీ ఎన్నికల ప్రచారానికి అవసరమైన కరపత్రాలవంటి వాటిని రూపొందించడంలోను, ప్రసంగాలలో పేర్కొనవలసిన అంశాలను నిర్ణయించడంలోను పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యులు తోడ్పడాలని సాదిక్ అలీ కోరారు.

ఆహారోత్పత్తి, పరిశ్రమలు పెంపొందడం, విద్యుచ్ఛక్తి వగైరా పథకాలు, విదేశీ వ్యవహారాల విషయాలలో ప్రభుత్వ విజయాలను వివరించే కరపత్రాలను ఎ.ఐ.సి.సి. రూపొందిస్తున్నదని సాదిక్ అలీ తెలిపారు.

ఈ సమావేశంలో ప్రసంగించినవారిలో శ్రీయుతులు ఎస్. వి. కృష్ణమూర్తిరావు, పి. వెంకట మల్యయ్య, కె. పి. శర్మ, హెచ్. పి. మాథుర్, బి.కె.పి. పిల్లై, విశ్వనాథరాయ్, శ్రీ నారాయణదాస్, ఎస్. ఎన్. చతుర్వేది, అర్జునఅరోరా; జగన్నాథపహాడియా, శ్రీమతి మరగతం చంద్రశేఖర్ ప్రభృతులున్నారు.

ప్రజలకు ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించడంతో పాటు అవసరాలను గురించి తెలుపడానికి కూడా అభ్యర్థులు సిద్ధపడతారని వక్తలు పేర్కొన్నారు.

రూపాయి విలువ తగ్గింపుకు దారితీసిన పరిస్థితులను ప్రజాబాహుళ్యానికి వివరంగా తెలపాలని వారన్నారు.

హైదరాబాద్‌లో నవరాత్రులు

హైదరాబాద్, అక్టోబర్ 19 —శ్రీ అంకవెంకటేశ్వర కాఫీ సర్వీసెస్‌లో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు గత శనివారం నుంచి తుల్జాభవన్‌లో వైభవంగా జరుగుతున్నాయి. ఈ తొమ్మిది రోజులూ ఉదయాన్నే సాయంత్రం, హరికథలు, పూజలు ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు జరుగుతాయి. ఈ ఉత్సవాలను స్థానిక శ్రీ నవాతన భాగవత భక్త సమాజంవారు నిర్వహిస్తున్నారు.



ఒరిస్సా కాంగ్రెసులో విభేదాలు

సమసిపోగలవని శ్రీ త్రిపాఠీ ఆశాభావం

కలకత్తా, అక్టోబరు 19 — ఒరిస్సా కాంగ్రెసు నాయకులు "గతాన్ని విస్మరించి" ప్రాతివదికపై తమ మధ్యగల విభేదాలను సరిచక్కదిద్దుకొనడానికి యత్నిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ త్రిపాఠీ నిన్న దమదమ విమానాశ్రయంలో పత్రికలవారితో చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొనడానికి ఢిల్లీ వెడుతూ ఆయన ఇక్కడకు వచ్చారు. విభేదాలను సరిచక్కదిద్దుకొనే విషయంలో తన మంత్రివర్గ సహచరులనుంచి, కాంగ్రెసు కార్యకర్తల నుంచి పూర్తిసహకారం లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

రానున్న జనరల్ ఎన్నికలలో పార్టీ విజయానికి కాంగ్రెసువాదులు సమైక్యంగా కృషి చేయగలరని ఆయన అన్నారు.

ఒరిస్సాలో కాంగ్రెసుపార్టీ విజయానికి మంచి అవకాశాలున్నవని ఆయన అన్నారు.

శ్రీ త్రిపాఠి ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తోపాటు హోం మంత్రి శ్రీ నందా, ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతాలను కూడా కలుసుకుంటారు.

డిప్యూటీ కలెక్టర పదవీ విరమణ వయస్సు

55 నుంచి 58 సంవత్సరాలకు హెచ్చించాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 19— డిప్యూటీ కలెక్టర్ల పదవీ విరమణ వయస్సును 55 నుంచి 58 సంవత్సరాలకు పెంచాలని మొన్న ఇక్కడ జరిగిన డిప్యూటీ కలెక్టర్ల సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జంటనగరాలలో జీవన వ్యయం, ఇంటి అద్దెలు అధికంగా వున్నందున అక్కడ నియమితులయ్యే డిప్యూటీ కలెక్టర్లకు ప్రత్యేక అలవెన్సును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేశారు.

ఐ. ఎ. ఎస్. ఉద్యోగాలకు డిప్యూటీ కలెక్టర్లకు కేటాయించిన 25 శాతం కోటాను 50 శాతానికి హెచ్చించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి సభ విజ్ఞప్తి చేసింది.

సంఘం కొత్త కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ టి. మధ్వ నరసయ్య ఎన్నికైనారు.

ఈ కిందివారుకూడా కార్యవర్గానికి ఎన్నికయారు.

ఉపాధ్యక్షులు శ్రీ వై. రామమూర్తి కార్యదర్శి శ్రీ జి. ఎస్. రెడ్డి. సంయుక్త కార్యదర్శి కె. వి. ఎస్. గౌడ్.

దిల్‌సుఖ్‌నగర్ బాలానంద సంఘం కొత్త కార్యవర్గం

హైదరాబాద్, అక్టోబరు 19 — దిల్‌సుఖ్‌నగర్ రవీంద్ర బాలానందసంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ జరిగినది. సమావేశంలో 1966-67 సంవత్సరానికి ఈ క్రింది కొత్తకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు : శ్రీమతి కె. హైమావతి ఉపాధ్యక్షులు : శ్రీ జి. రామకృష్ణారావు శ్రీమతి యు. వి. రమణ. ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. మధ్వారావు, సంయుక్త కార్యదర్శులు : శ్రీ ఎల్. సుబ్రహ్మణ్యం శ్రీ పి. రామస్వామి, కోశాధికారి : శ్రీమతి వరోజినీ పవనంతరావు, సంగీత దర్శకులు : శ్రీ జి. కృష్ణమూర్తి.

కంటోల్స్, వాటి అమలు

పరిశోధన కొనసాగింపుకు ప్లానింగ్ కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—ప్రస్తుతం అమలులోగల కంట్రోల్స్ ఎంతవరకు ప్రయోజనకరంగా వున్నవో తెలుసుకొనడానికి కేంద్ర మంత్రిత్వశాఖల సహకారంతో పరిశోధనలు కొనసాగించడానికి ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది.

ఈ పరిశోధనలను నిర్వహించిన నిమ్నతుల పతుర్థ ప్రణాళికలో భాగంగా నిధినిపేదాలపై సమగ్రమైన అధ్యయనాన్ని రూపొందించడానికి సంకల్పించినట్టు తెలుస్తున్నది.

ఈ పరిశోధనలు ప్రధానంగా ఈ క్రింది విషయాలకు సంబంధించిన అయితు రకాల అంశాలపై జరుగుతాయి:

(1) ఆహారధాన్యాలు, ఇతర వ్యవసాయోత్పత్తులు (2) ఇతర వస్తువులు (3) విదేశీ మారకద్రవ్యం, దిగుమతులు (4) పరిశ్రమలకు లైసెన్సులు (5) వస్త్రాల విధానం ద్వారా అంశాలు.

నిర్వహణ దృష్ట్యా, చతుర్థ ప్రణాళిక అమలుకు సాధనాలు కాగల దృష్ట్యా ఈ పరిశోధనలు కొనసాగుతాయి.

ఎంపికల ఎన్నికలు

శ్రీ టి. వి. రాఘవులు

హైదరాబాద్, అక్టోబర్ 19— పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు 29 వ తేదీ ఉదయం విజయవాడ చేరుకుంటారు. 30 వ తేదీ ఉదయం నత్తెనపల్లి వెడతారు. అదేరోజు సాయంత్రం విజయవాడ చేరుకుంటారు. 31 వ తేదీ సాయంత్రం ఇక్కడకు తిరిగి వస్తారు.

డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య

పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య 24 వ తేదీ సాయంత్రం విజయవాడ వెడతారు. 25 వ తేదీ మధ్యాహ్నానికి నెల్లూరు చేరుకొంటారు. అక్కడ నెల్లూరు జిల్లాలో ఇందుకూరుపేట, వెంకటగిరి పంచాయతీ సమితి పథకాలను కలుసుకొంటారు. అదే రోజు సాయంత్రం తిరుపతికి వెడతారు.

27 వ మద్రాసు వెడతారు. 28, 29 వ తేదీలలో మద్రాసు ప్రభుత్వం అమలు జరుపుతున్న గృహ నిర్మాణ పథకాలను పరిశీలిస్తారు. 30 వ తేదీ సాయంత్రం విమానంలో ఇక్కడకు తిరిగి వస్తారు.

117 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు

వచ్చే 14 మాసాలలో ఇండియాకు అవసరమని అంచనా

రోమ్, అక్టోబర్ 19— ఇండియాలో గతసంవత్సరం సంభవించిన అనావృష్టి పరిస్థితులవల్ల, ఈ సంవత్సరం పెక్కు రాష్ట్రాలలో వరి పంట దెబ్బతిన్నందువల్ల రానున్న 14 మాసాలలో 11,700,000 టన్నుల మేరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనవలసి వుంటుంది.

ఈ కొత్త అంచనాను ఇక్కడ సమావేశమవుతున్న అమెరికా ఆహార, వ్యవసాయ సమితికి అందజేశారు. లోగడ రూపొందించిన అంచనాకంటె ఇది 27,00000 టన్నులు ఎక్కువ.

ఇండియా వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. సి. మాథుర్ ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం వరి లక్షల టన్నులకు పైగా దిగుమతి అవసరమన్నారు. అలాగే ఇండియాలో నాలుగు లక్షల టన్నుల మేరకు ఉత్పత్తికాగలవన్నారు.

ఇప్పుడు అవసరాలకు, సరఫరాకు మధ్యగల లోటును తగ్గించేసుకొనడానికై మరి ఒకటి రెండేళ్ళపాటు దిగుమతులు, వరికరాల సహాయం అవసరమని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికి కొత్తగా ఇండియా రూపొందించిన పథకం త్వరితంగా పంట చేతికి వచ్చే విత్తనాల సరఫరాను, మరింత ఉత్తమ నీటి పారుదల సౌకర్యాలను, బాధ్యతల విషయంలో రైతులకు కలగజేసే ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.

1972-73 సంవత్సరం నాటికి ఇండియా ఆహార ధాన్యాల దిగుమతికి స్వస్తిచెప్పగలదని నమ్మదని, తూర్పుగా మాత్రం పెద్దఎత్తున దిగుమతులు అవసరమని ఆయన అన్నారు.

కాండ్వా పట్టణంలోని బొంబాయి బార్డర్ ప్రాంతంలో కోపోద్రిక్తులైన విద్యార్థి ప్రదర్శకులు చెదరగొట్టడానికి పోలీసులు బెత్తం ప్రయోగం చేసినట్టు తెలుస్తున్నది.

పసికందుల వెన్నెలచందురుడు
శ్రీగిరిజాగ్రైడు
3, 4, 5 తరగతులకు ప్రతిగ్రైడునందు అన్నిసబ్జెక్టులుండుటయు!
ఏదో మీ ప్రతి!

క్రీడాభిరామం

మొయినుద్దౌలా క్రికెట్ మ్యాచ్:

దంగార్‌పూర్ జట్టు చే 7 వికెట్లకు 266 పరుగులు

హైదరాబాద్, అక్టోబర్ 19— స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జట్టుకు, దంగార్‌పూర్ జట్టుకుమధ్య నేడిక్కడ జరుగుతున్న మొయినుద్దౌలా గోల్డ్‌కప్ బాంబియన్ షిప్ రెండవ సెమీఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగగా లంచ్ విరామ సమయానికి దంగార్‌పూర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఏడువికెట్ల నష్టానికి 266 పరుగులను స్కోరు చేసింది

స్టేట్ బ్యాంకుజట్టు తన మొదటిఇన్నింగ్స్‌లో 377 పరుగులను సాధించింది.

క్రికెట్ మ్యాచ్‌లో సి.ఆర్.ఆర్. కాలేజీపై ఆంధ్ర లయోలా గెలుపు

ఏలూరు, అక్టోబరు 19— స్థానిక సర్ సి. ఆర్. ఆర్. కాలేజీలో ఇటీవల వాలీ, బాస్కెట్‌బాల్, క్రికెట్ ఆట పోటీలు జరిగాయి.

హాకీ,బాస్కెట్‌బాల్ మ్యాచ్‌లలో ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజి, విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలను ఓడించింది. క్రికెట్ మ్యాచ్‌లో ఆంధ్ర లయోలా కాలేజి గెలుపొందింది.

స్కోరు వివరం: బాస్కెట్‌బాల్: సి.ఆర్ ఆర్. కాలేజి 96 (సి. రమణరావు 30). ఆంధ్ర లయోలా కాలేజి 26.

హాకీ: సి.ఆర్.ఆర్. కాలేజి1.00 స్కోరుతో లయోలా కాలేజిని ఓడించింది.

క్రికెట్: ఆంధ్ర లయోలా కాలేజి 180 పరుగులతో గెలుపొందింది.

గుంటూరు "శ్రీ"గా నరసింగరావు ఎన్నిక

తెనాలి, అక్టోబర్ 19—1966 సంవత్సరానికి "మిస్టర్ గుంటూరు డిస్ట్రిక్టు"గా స్థానిక వి. ఎస్. ఆర్. కాలేజీకి చెందిన బి. కాం. విద్యార్థి శ్రీ సి. వి. వి. నరసింగరావు ఎన్నికైనాడు. మొన్న ఇక్కడ జరిగిన ప్రథమ గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఉత్తమ శరీర సౌష్ఠవానికి నిర్ణయించబడిన పుచ్చా వెంకటేశ్వర్లు మెమోరియల్ ట్రోఫీని "మిస్టర్ గుంటూరు డిస్ట్రిక్ట్"గా ఎన్నికైన శ్రీ నరసింగరావుకు బహూకరించారు.

సమీపాన వందమందికి పైగా ఈ పోటీలలో పాల్గొన్నారు.

ఆంధ్రయూనివర్సిటీలో వెయిట్ లిఫ్టింగ్ లోను ఫెదర్ వెయిట్ క్లాస్‌లోను ఛాంపియన్ షిప్ గత రెండు సంవత్సరాలుగా శ్రీ నరసింగరావు గెలుచుకుంటున్నారు. గత సంవత్సరం జరిగిన ఉత్తమ శరీరసౌష్ఠవం పోటీలలో నరసింగరావుకు ద్వితీయ బహుమతి లభించినది. కోయంబత్తూరు, బెంగుళూరులలో జరిగిన జాతీయ బాంబియన్ షిప్స్‌లోను కొలంబో, పూనాలలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ పోటీలలోను నరసింగరావు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ పోటీలు అలూకా హైయర్ సెకండరీ స్కూలులో జరిగాయి.

జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెప్ప శ్రీదోస్తరావు ప్రారంభించారు. జిల్లాసంఘం కార్యదర్శి డాక్టరు సీతారామాచార్యులు వివేచికి శ్రమించారు.

క్రీడాకారులు పి. వి. రంగా (స్టేట్‌బాంక్), కె. రాయప్ప (విజయవాడ), గొర్రె వీరరాఘవస్వామి (జిల్లా సంఘం అధ్యక్షులు), గణనవరం రాధాకృష్ణమూర్తి (హైదరాబాదు), రెడ్డి సాంబశివరావు (తెనాలి), బి.

బర్మాలో పర్యటించే ఇండియా ఫుట్ బాల్ జట్టు

కెప్టెన్‌గా అరుణ్ ఘోష్ ఎన్నిక

కలకత్తా, అక్టోబర్ 19— అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్యకు చెందిన 17 మంది సభ్యులగల జట్టు ఈ నెల 22 నుంచి 27 వ తేదీవరకు బర్మాలో పర్యటించనున్నది.

రైల్వేలకు చెందిన స్టాపర్ బ్యాక్ అరుణ్ ఘోష్ ఇండియాజట్టుకు నాయకత్వం వహిస్తారు. ఇండియాజట్టు మాజీ కెప్టెన్, స్టాపర్ జర్నాయిల్‌సింగ్ కాళ్ళకు ఇటీవల గాయాలు తగిలినందున, జర్నాయిల్ సింగ్ మళ్ళీ ఈ జట్టులో చేర్పడం జరగలేదు.

అస్సాం రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీ సుడల్ అమీన్ జట్టువెంట మేనేజరుగా వెడతారు.

బర్మాపర్యటనకు ఎన్నిక చేయబడిన ఇండియా జట్టు: అరుణ్‌ఘోష్ (కెప్టెన్) గోల్‌కీపర్స్: పి. తంగరాజ్ (బెంగాల్) ఎన్. బోస (నస్వీసెస్). బ్యాక్స్: పి. దేవ్‌నాథ్ (బెంగాల్), పి. ప్రసాద్ (బెంగాల్), సంజీవ్ బోస్ (రైల్వేజ్). యూసఫ్‌ఖాన్ (ఆంధ్ర). హాఫ్స్: కృష్ణారావు (మైసూరు) అబ్దుల్ లతీఫ్ (బెంగాల్) అల్తాఫ్ అహ్మద్ (బెంగాల్)ఫార్వర్డ్స్: పి. కె. బెనర్జీ, అశోక్ చటర్జీ (బెంగాల్) కాజల్ ముఖర్జీ (రైల్వేలు) పి. దేవ్ (బెంగాల్). ఇందర్ సింగ్ (పంజాబు). పి. కన్నన్. అరవమణియగం (బెంగాల్).

స్టాండ్ బైజ్: పి ముస్తఫా, కాంతిమిత్రా సమాజ్‌పతి. పి. గంగూలీ. ఎన్. అంథోనీ (రైల్వేజ్) పి. పిల్లై (బెంగాల్)

రంగూన్‌లో రెండు మ్యాచ్‌లలోను, పెగూలో ఒక మ్యాచ్‌లోను ఈ జట్టు పాల్గొంటుంది.

ఎ. సి. కాలేజి, హిందూకాలేజిల క్రికెట్ మ్యాచ్ డ్రా

గుంటూరు, అక్టోబర్ 19 — జిల్లా వరిష్ఠ గ్రౌండ్సులో ఆదివారంనాడు గుంటూరు ఏ. సి. కాలేజి జట్టుకు, హిందూ కాలేజి జట్టుకు మధ్య జరిగిన క్రికెట్‌మ్యాచ్ డ్రాతో ముగిసింది.

స్కోరు వివరం :—

హిందూ కాలేజి :. 178 (ఏ. నరసింహారావు 87, కె. ప్రభాకర్ 32) (సుబ్రహ్మణ్యం మూడు వికెట్లకు 25. రామసాయి రెండు వికెట్లకు 28).

ఏ. సి. కాలేజి :.తొమ్మిది వికెట్లకు 66 (మూర్తి 28) (ఏ. రామ మోహనరావు అయిదు వికెట్లకు 15, పి హరికుమార్ రెండు వికెట్లకు 15).

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టోర్నమెంటు

హైదరాబాద్, అక్టోబర్ 19 — అఖిలభారత అంతర్ - విశ్వవిద్యాలయాల బాస్కెట్‌బాల్ (పురుషుల) టోర్నమెంటు (దక్షిణ మండలం) నవంబరు నెలలో 19 నుంచి 21 వ తేదీ వరకు ఇక్కడ జరుగుతాయి.

బెంగుళూరు, వెంకటేశ్వర, కేరళ ఉస్మానియా, మదురై, నాగపూరు, బెంగుళూరు అగ్రికల్చరల్ యూనివర్సిటీ, ఆంధ్ర మైసూరు, మద్రాసు యూనివర్సిటీలు ఈ టోర్నమెంటులో పాల్గొంటాయని విశ్వ ఇక్కడ ప్రకటించారు.

బెల్గాం భవితవ్యంపై వివాదం కొనసాగుతున్నందున అక్కడ ప్రారంభించదలచిన కర్ణాటక యూనివర్సిటీని, గవర్నమెంట్ మెడికల్ కాలేజీని వరుసగా ధార్వార్, హుబ్లీలలో ఏర్పాటు చేయడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

నేడే చూడండి!
హరిహరనే ఖిలిస్తువారి
ఆమె ఎవరు?
దర్శకత్వం: బి. యస్. నారాయణ
నిర్మాత: పి. యస్. వీరప్ప
ఈస్టిండియా రిలీజ్

శేషమహల్. విజయవాడ
నాజ్ లిటిల్ బిగ్. గుంటూరు
(ఎయిర్‌కండిషన్డ్)
వారం
సగాయ
ఈస్మన్ కలర్
ఎస్.డి.నారంగ్
సంగీతం రవి
(కంటి. వెంకటేశ్వరరావు)
పి.డి.ఎ. వెంకటనారాయణ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2
Editor : Narla Venkateswara Rao